ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003.
Office — 72244

ఉదయం ★ ★
Regd. A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

110536

సంపుటి: 3 సంచిక 129 * సికిందరాబాద్ 11-2-1963 సోమవారం * 4 పేజీలు 7 నయాపైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–00
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–25

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ బీడీ బీడీలు
ము ఖ్యమైన రైల్వే స్టేషన్ కొట్లలోను దొరుకును
Manufacturers: GOVERNOR BEEDI FACTORY, MADRAS 12
Distributors: S. K. పాషా
1854 సుభాష్‌రోడ్ సికింద్రాబాద్ A.P.

కాశ్మీర్ చర్చలలో ప్రతిష్టంభన

వచ్చే నెల తిరిగి కలకత్తాలో సంప్రతింపులు

కొనసాగించడానికి నిర్ణయం

భుట్టోతో సమావేశానంతరం
సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 10

వచ్చేనెల 9వ తేదీనుండి 12వ తేదీవరకు కలకత్తాలో కాశ్మీర్ సమస్య పరిష్కారానికై తిరిగి మంత్రివర్గ స్థాయిలో చర్చలు జరపడానికి ఇండియా, పాకిస్తాన్ నేడు అంగీకరించినవి.

అంతకుముందు జరిగిన చర్చలలో ఉభయదేశాల ప్రతినిధులు కాశ్మీర్ విభజన విషయంలో ఒక అంగీకారానికి రాలేక పోయినందువల్ల, ప్రతిష్టంభన పరిస్థితి ఏర్పడి చర్చలు ఇంతటితో విఫలమైపట్టేవే మోనన్న అను మానానికి ఆస్కారం ఏర్పడింది

నేటిరాత్రి భారతప్రతినిధి వర్గనాయకుడు సర్దార్ స్వరణ్‌సింగ్, పాక్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ భుట్టో కడపటిసారి సమావేశం జరిపిన తరువాత, వచ్చే నెలలో కలకత్తాలో కాశ్మీర్ చర్చలు కొనసాగించడానికి అంగీకరించినట్టు ప్రకటించారు.

కాశ్మీర్ సమస్యపై భారత, పాకిస్తాన్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న సంప్రదింపులలో నేడు ప్రతిష్టంభన నెలకొన్నది.

కాశ్మీర్ సంప్రదింపులలో ప్రస్తుతం క్లిష్ట ఘట్టం ఏర్పడినదని. అయితే ఇంతటితో ఈ చర్చలు విఫలమై పోగలవని భావించలేరాదని, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో నేడు ఇక్కడ అన్నారు.

విత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

కాశ్మీర్ విభజనకు సంబంధించిన అంశం కూడా కలకత్తా ప్రతిపాదనలపై చర్చలకు పాకిస్తాన్ అంగీకరించడం, తన ప్రాతిపదిక పై ఖరి అయిన స్థైర్యమైట్‌ను వదలుకోవడం కాదని ఆయన స్పష్టీకరించారు.

కాశ్మీర్ లోమన భవితవ్యం పాకిస్తాన్ ఆర్థిక శ్రేయస్సు కాశ్మీర్ అభీష్టం అనే మూడింటి పై పాకిస్తాన్ పైఖరి ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

కాశ్మీర్ వివాద పరిష్కారానికి ఇండియా చేసిన ప్రతిపాదనలపై పాకిస్తాన్ తన అభిప్రాయాన్ని తొలిసారిగా నిన్నటి ఉదయం తెలిపింది

పాక్ ప్రతిధివర్గ నాయకుడు శ్రీ భుట్టో నేడు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ పై విషయాన్ని తెలియజేశారు.

ప్రస్తుతం జరుగుతున్న చర్చలు పరిసమాప్తమైన తరువాత ఇండియా పాకిస్తాన్ మళ్ళీ చర్చలు జరపగలవాఅని పరిస్థితి లేకపోతే ఇంతటితో విఫలమైపట్టేవే మోనన్న అను మానానికి ఆస్కారం ఏర్పడింది

శ్రీ జి. పార్థసారథి నేట ఉదయం తనను కలుసుకున్నారు

ఆయనకు పాకిస్తాన్ అభిప్రాయాన్ని అందచేశామని శ్రీ భుట్టో అన్నారు

శ్రీ భుట్టో పాక్ ప్రతిపాదనలపై వివరించడానికి నిరాకరించారు.

కాశ్మీర్ చర్చల విషయంలో రేపు ఉదయం ఒక సంయుక్త పత్రికటన వెలువడనున్నది.

తొలి పరిస్థితి

కాశ్మీర్ సమస్య పరిష్కారావకాశాలు సన్నగిలినట్లు నేటి రాత్రి పరిస్థితి వల్ల ద్యోతకమవుతున్నది.

కాశ్మీర్‌లోయకు ఎవరు తీమకోవాలి అనే విషయం ఎటూ తేలక మంత్రివర్గ సాయాత్మకమైన ఘట సంప్రదింపులు విఫలమయ్యేట్టుగా ఉన్నాయి

తుది ఘడంలో రాజీకుదిరితే తప్ప, నాల్గవ సారి సంప్రదింపులు జరిగే అవకాశంకూడా కన్పించడం లేదు

భారత, పాకిస్తాన్ ప్రతినిధి వర్గాల నాయకులు సర్దార్ స్వరణ్ సింగ్, శ్రీ భుట్టో రెండుసార్లలోనూ మొత్తం 90 నిముషాలపాటుసమావేశమయ్యారు కాని కాశ్మీర్ విభజన పథకంపై సంకాలిప్తాయానికి రావడంలో ఇరుపక్షాలూ విఫలమయాయి.

ఈ సమస్యకు కాశ్మీర్‌లోయఆయువుపట్టు అని విదేశ పత్రికావిలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ భుట్టో అన్నారు.

ఈ లోయ విషయమే ప్రధానమైనదని ఆయన అన్నారు. ఈ విషయంపై ఇరుదేశాల పైఖరులకు ప్రస్తుతం పొత్తు కుదరడంలేదు. నేటి రాత్రి గం 11ల తరువాత సర్దార్ స్వరణ్ సింగ్‌తో సమావేశమయ్యే సందర్భంలో పరిస్థితి మారితే తప్ప ప్రయోజనం లేదని శ్రీ భుట్టో అన్నారు

"చర్చలు ముందుకు సాగని స్థితిలో ఉన్నాము అనే మాటలతో శ్రీ భుట్టో తమ వ్యాఖ్య ప్రారంభించారు.

నాల్గవ సారి సంప్రదింపులు జరపే అవకాశాన్ని గురించి ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు.

"అవకాశాలు పూర్తిగా మృగ్యం కానప్పటికి ఇప్పుడు అభివృద్ధి సాధించలేకపోతే మళ్ళీ సంప్రదింపులు జరపటంలో అర్థం కనిపించదు"

"మా మటుకుమేము సంప్రదింపులకు అవకాశాలు లేకుండా చేయము సంప్రదింపులు విఫలమయ్యేందుకు దోహదం కూడా చేయము" అని శ్రీ భుట్టో అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"అవకాశాలు కొంత వరకూ సన్నగిలినప్పటికీ, మా ప్రయత్నాలనుమాత్రం మేము కొనసాగిస్తాము."

ఇరాక్‌లో పూర్తిప్రశాంతి

బాగ్దాద్, ఫిబ్రవరి 10

ఇరాక్ అంతటా ప్రశాంతి నెలకొన్నట్లు బాగ్దాద్ రేడియో నేట ఉదయం ప్రకటించినది. కర్ఫ్యూ కూడా తొలగించబడిందని బాగ్దాద్ రేడియో ప్రకటనలో తెలియచేసింది. విమానాశ్రయాలు, రైల్వేలు మళ్ళీ పనిచేయడం ప్రారంభించాయి.

బాగ్దాద్‌లో ఘర్షణలు

విదేశ ప్రయాణీకుల కథనం

బెహరాన్, ఇరాక్ ఫిబ్రవరి 10 ఇరాక్‌లో సైనిక తిరుగుబాటు జరిగి శాంతి పరిపాలనకు స్వస్తి చెప్పిన తరువాత బాగ్దాద్‌లో చెదురుచెదురుగా తీవ్రమైన ఘర్షణలు జరుగుతున్నవని, బాగ్దాద్ నుండి వచ్చిన కొందరు విదేశ ప్రయాణీకులు తెలుపుతున్నారు. సాయుధులైన కమ్యూనిస్టులు ఇరాక్ విప్లవాన్ని అణచివేయడానికి యత్నిస్తున్నారని వారు అన్నారు.

నూతన ప్రభుత్వం అధికారాన్ని పూర్తిగా కైవసం చేసుకున్నప్పటికీ కమ్యూనిస్టులు ప్రతిఘటన మానుకోలేదని వారు అన్నారు.

బాగ్దాద్ నుండి తిరిగివచ్చిన విదేశ ప్రయాణీకులతో పాక్ ఆర్థిక మంత్రి కూడా ఉన్నారు.

దక్షిణ రొడీషియాలో హింసాకాండ

చెలరేగ వచ్చునట

సోమ. టాంగానీక, ఫిబ్రవరి 10

"జూపా" మాజీ నాయకుడు శ్రీ జోగుబా ఎన్‌కో మోచు నిన్నటి దినం అరెస్టు చేసిన కారణంగా, దక్షిణ రొడీషియా లోని జాతీయ వాదులు అవసరమైతే హింసా చర్యలకు దిగవచ్చునని ఆఫ్రికన్ నాయకుడు ఒకరు నేడు ఇక్కడ, అన్నారు.

చైనా సిలోన్‌లో నౌకాస్థావరాన్ని కోరలేదు

పెకింగ్ ప్రతినిధి స్పష్టీకరణ

పెకింగ్, ఫిబ్రవరి 10

ఆర్థిక సహాయానికి బదులుగా సిలోన్‌లో చైనా నౌకాస్థావరాన్ని కోరిందని ఒక భారతీయ పత్రికలో ప్రచురితమైన వార్తను చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు ఖండించారు.

కృశ్చేవ్ సిద్ధాంతాలకు కమ్యూనిస్టుపార్టీ అనుకూలత

డాంగే తీర్మానంపై జాతీయ సమితి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

మాస్కో, పెకింగ్ సైద్ధాంతిక విభేదాలపై శ్రీ డాంగే సమర్పించిన ముసాయిదా తీర్మానంపై భారత కమ్యూనిస్టుపార్టీ నేషనల్ కౌన్సిల్ నేడు చర్చ ప్రారంభించింది ఈ తీర్మానం కృశ్చేవ్ ధోరణిని సమర్థిస్తున్నదని భావిస్తున్నారు.

1960 లో జరిగిన కమ్యూనిస్టుపార్టీ తీర్మానాల పరిధిలో డాంగే తీర్మానం రూపొందించబడిందని పార్టీ ప్రతినిధి ఒకరు అన్నారు

1960 లో జరిగిన కమ్యూనిస్టుపార్టీ 81 వ మహాసభ ప్రకటనలోని అంశాలను చైనా ఉల్లంఘించిందని పలువురు కమ్యూనిస్టు ప్రతినిధులు అభిప్రాయపడుతూ ఉన్నారని కూడా ఈ ప్రతినిధి అన్నారు

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి రేపటి సమావేశంలో డాంగే తీర్మానాన్ని ఆమోదించవచ్చునని కూడా భావిస్తున్నారు.

నేడు జరిగిన చర్చలలో కమ్యూనిస్టు ప్రతినిధులు పలువురు కృశ్చేవ్ సిద్ధాంతాలపట్ల నే అనుకూలత ప్రదర్శించారు

ఢిల్లీలో ప్రజాసహకార కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (పి. టి. ఐ)

పౌరుల కేంద్ర మండలి. ఇక్కడ ఒక "పౌర సహాయక సంఘా"న్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘానికి శ్రీ బల్వంత్ రాయ్ మెహతా చైర్మన్‌గా ఉంటారు

ఈ సంఘంలో శ్రీమతి లక్ష్మీమీనన్ శ్రీయుతులు, ఎ. వి. వాజపేయీ ఎస్. ఎస్. ద్వివేది యు. ఎస్. దీక్షిత్ ఎల్. ఎన్. మిశ్రా కర్నల్ బి. హెచ్ పైద్. వెంకట్‌రామ్, ఎస్ అహ్మద్ మెహ్తా ఎల్. సి పైన్. ఎ. ఇ టి. బారో, బ్రిజ్ మోహన్, ఇందర్ జిత్. టికారామ్ పాలివాల్ సతీశ్ చంద్ర, శ్యామ్ ప్రసాద్ వాసవ్ దా, బి పై గుప్త్ రాల్ రోటరిక్లబ్ ప్రతినిధి ఒకరు, శ్రీమతి అనిసి కిద్వాయ్, కుమారి ముకుల్ ముఖర్జీలు సభ్యులుగా ఉంటారు.

బంగారం అక్రమ రవాణాను అరికట్టి తీరుతాము

మొరార్జీ ప్రకటన

అజ్మీర్, ఫిబ్రవరి 10

బంగారం అక్రమ రవాణాను తుదముట్టించడానికి ప్రభుత్వం కృత నిశ్చయమై ఉన్నదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జి దేశాయ్ నేడు ఇక్కడ అన్నారు.

ఈ ఉద్దేశంతోనే ప్రభుత్వం గోల్ కంట్రోల్ ఉత్తర్వులను జారీచేసిందని ఆయన అన్నారు. బంగారం రూపంలో నిరుపయోగంగా పడిఉన్న ధనాన్ని దేశరక్షణకు అభివృద్ధిపథకాల నిర్వహణకు ఉపయోగించాలని ఆయన అన్నారు. దేశ సమస్యత ఎంతో అవసరమనికూడా శ్రీ మొరార్జీ ఇక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

కొలంబో ప్రతిపాదనలు అంగీకరించడం జాతి గౌరవానికే భంగకరం

శ్రీ కామత్ ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 10

చైనాతో చర్చలకు కొలంబో ప్రతిపాదనలను పాక్షికపరికరా అంగీకరించే అది పెద్ద రాజకీయ తప్పిదం కాగలదని పార్లమెంటు సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ నేడు ఇక్కడ అన్నారు. కొలంబో ప్రతిపాదనలను అంగీకరించడం జాతి గౌరవానికే భంగకరమని ఆయన అన్నారు.

కున్‌మింగ్‌లో ప్రిన్స్ నరోదమ్‌కు చౌఎన్-లై స్వాగతం

టోక్యో ఫిబ్రవరి 10

చైనా ప్రధాని చౌఎన్-లై కున్మింగ్‌లో కంబోడియా అధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్‌కు స్వాగతం చెప్పినట్లు పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది. కంబోడియా అధినేతకు స్వాగతం చెప్పడానికై చైనా ప్రధాని నేడు పెకింగ్ నుండి కున్‌మింగ్‌కు వెళ్ళారని కూడా పెకింగ్ రేడియో పేర్కొన్నది.

కాంబోడియా అధినేత చైనా పర్యటన సందర్భంలో కున్మింగ్‌లో తొలి మజిలీ చేస్తున్నారు

సిల్చార్ సంఘటనలపట్ల హోమ్‌మంత్రి విచారం

షిల్లాంగ్, ఫిబ్రవరి 10

సిల్చార్‌లో ఇటీవల ఇరువర్గాల మధ్యజరిగిన ఘర్షణలపట్ల కేంద్ర హోమ్‌మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి విచారం ప్రకటించారు. ఈఘర్షణలలో 9 మంది మరణించిన విషయం మాపాఠకులకు విదితమే. అస్సాంప్రభుత్వం ఈ సంఘటనలపై దర్యాప్తు జరపాలని పీటికారకులై నవారిని శిక్షించాలని హోమ్‌మంత్రి కోరారు.

పడవ ప్రమాదంలో 11 మంది మునక

కతిహార్, ఫిబ్రవరి 10

గత ఆదివారంనాడు ఇక్కడికి సమీపంలో గంగా నదిలో కరాహ్ గొలా ఘటం నుండి బయలుదేరిన ఒక పడవ నది మధ్యలోకి వెళ్ళగానే మునిగి 11 మంది మరణించినట్టు అనుమానిస్తున్నారు.

నదీజలాల పంపిణీకి కేంద్రం కొన్ని ప్రతిపాదనలు రూపొందించగలదట

మైసూరు ముఖ్యమంత్రితో చర్చలు జరిపిన పిదప శ్రీ హఫీజ్ మహమద్ ఇబ్రహీమ్ ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 10

కృష్ణా గోదావరి నదిజలాల పంపిణీ సమస్యపై రాము కేంద్రమంత్రులతో ఏ విధమైన చావరకంలేకుండా చర్చలు జరిపామని, మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప నేడు పత్రికావిలేకరులకు చెప్పారు.

ఈ సమస్యను సహేతుకంగా పరిష్కరించకపోతే తమ రాష్ట్రప్రజలు ఎదుర్కొనవలసివచ్చే ఇబ్బందులను మైసూరు ప్రతినిధులు వివరించి చెప్పారని కూడా ఆయన అన్నారు.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ హఫీజ్‌మహమద్ ఇబ్రహీమ్ పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, నదిజలాల పంపిణీసమస్య పరిష్కారానికి కేంద్రప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలను రూపొందించగలదని. ప్రస్తుతంమాత్రం ప్రతిపాదనలు ఏవీ లేవని అన్నారు.

మైసూరు ప్రతినిధి ఒకరు పత్రికావిలేకరులతో మాటాడుతూ, కృష్ణా జలాల పరిపూర్ణ వినియోగానికి మైసూరు, మహారాష్ట్రలకు కూడా అవకాశం కల్పించాలని అన్నారు

నాగార్జునసాగర్ వద్ద కాని లేక శ్రీశైలం వద్దకాని మళ్ళించేటంతనీరు కృష్ణలో లేదని తమరాష్ట్రం వాదిస్తున్నటు మైసూర్ అధికార ప్రతినిధి తెలిపారు. ఎగువ పరివాహక మండలాలలోని కృష్ణనీరు అంతే ఆమండలాలలోని జనపదీడిత ప్రాంతానికే కావాలని ఆయన అన్నారు.

కృష్ణలోని మిగులు నీరు తమకు కావాలని ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రాల అభ్యర్థనలను తోసి వేయాలని ఆయన అన్నారు.

మైసూర్, మహారాష్ట్రాలలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు కృష్ణ నీటిని పూర్తిగా లభ్యం చేయాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలూ అభ్యర్థనలనూ ఆమోదించే సమయంలో ఎగువ కృష్ణా ప్రాజెక్టు భీమా ప్రాజెక్టు వంటి మేజరు ప్రాజెక్టులను పెక్కు మధ్యతరహా ప్రాజెక్టులనూ మైసూరు వదలు కోవలసి వస్తుందని ఆయన అన్నారు. నిటి కొరత ప్రాంతాలలోనే ఈప్రాజెక్టులు ఉన్నాయని, మైసూరులో కృష్ణ ప్రవహించే మండలమంతా సీమ ప్రాంతమేనని ఆయన అన్నారు.

"ఆర్థికవ్యవస్థను పటిష్టం చేసుకోవాలి"

ఆంధ్రప్రదేశ్ సోషలిస్ట్ నాయకుని సూచన

ఎర్నాకులం ఫిబ్రవరి 10 పి టి ఐ.

చైనా దురాక్రమణ సవాల్ తరుణంలో దేశ కర్తవ్యం త్రిముఖమైనదని రాష్ట్ర సోషలిస్టుపార్టి నాయకుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. మురహరి నేడు ఇక్కడ అన్నారు.

భారత భూభాగంలో చైనా దురాక్రమణ దారులుకాలూన్వకుండా చేయటం. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవడమేద్విన ముఖ కర్తవ్యమని ఆయన అన్నారు:

ప్రస్తుతం అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలని ఆయనఅన్నారు సామూలు పరిస్థితులలో కూడా రక్షణ యత్నాలు కొనసాగగలవని ఆయన అభిప్రాయపడారు.

ఇరాక్ స్థానాన్ని పునరుద్ధరించడమే విప్లవ ఆశయం

నూతన అధ్యక్షుని ప్రకటన

కైరో ఫిబ్రవరి 10 పి. టి. ఐ.

అరబ్ రాజ్యాలలో ఇరాక్ స్థానాన్ని పునరుద్ధరించాలనే ఇరాక్ విప్లవాశయమని ఇరాక్ నూతనఅధ్యక్షుడు అబ్దుల్ సలామ్ ఆరెఫి అన్నట్టు మధ్య పాశ్చాత్య వార్తాసంస్థ ప్రకటించింది.

కైరో వార్తాపత్రిక "అల్ అహ్రామ్" ప్రతినిధులతో టెలిఫోన్‌లో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

నగరంలో జరిగిన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలోని పారిశ్రామిక సంస్థల స్టాల్స్‌లో ఉత్తమ అలంకరణ బహుమతిని ఆల్విన్ షో రూమ్ మేనేజర్ శ్రీ మోహన్‌కు గవర్నర్ శ్రీ నగేష్ ప్రదానం చేస్తున్నప్పటి దృశ్యం.

విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి స్వస్తి చెప్పే ప్రసక్తి లేదు

ఢిల్లీలో అధికార స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 (పి.టి ఐ)

రామచంద్రాపురంవద్ద నెలకొల్పదలచిన భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి స్వస్తిచెప్పలేదని. ఆఫ్యాక్టరీ ఉత్పాదకశక్తిని హెచ్చించాలన్న ఉద్దేశ్యంతో ఫ్యాక్టరీ స్థాపనలో సహకరిస్తున్న చెకోస్లవేకియా నిపుణులతో కొన్నిసాంకేతిక విషయాలపై పరిశీలన జరుగుతున్నదని నేడు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

ఫ్యాక్టరీస్థాపనకు స్వస్తిచెబుతారని ఆంధ్రప్రదేశ్‌లో పలుకుబడి కలిగిన వర్గాలు అనుమానాలు ప్రకటించిన తర్వాత పై విధంగా స్పష్టీకరించడం జరిగింది.

రామచంద్రాపురం వద్ద ఫ్యాక్టరీ నిర్మాణానికి చాలా ఆలస్యం కలిగే పక్షంలో. దాని కొరకు ఆర్డర్ చేసిన పనులను తిరుచిరపల్లికి తరలిస్తారని భారీ విద్యుత్ పరికరాల సంస్థ చైర్మన్ శ్రీ కె బి మాధుర్ ఇటీవల చెప్పారని వచ్చిన వార్తలవల్ల అనుమానాలకు అవకాశం ఏర్పడింది

పథకంలో సవరణలు

వివరణలో దిగువవిధంగా ఉంది.

రామచంద్రాపురం ఫ్యాక్టరీలో 25 మెగావాట్లు మొదలు 60 మెగావాట్ల వరకు శక్తివంతమైన యంత్రాలను ఉత్పత్తి చేయాలని తొలుత ఉద్దేశించి. అందుకు అనుగుణ్యంగా పథకం రూపొందించారు అయితే పొరుగునగల ప్రాంతాలలో చెలకొల్పే సిమ్ తం 100 మెగావాట్ల శక్తివంతమైన జలవిద్యుత్ యంత్రాలు అవసరమని కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం సిఫార్సు చేసినట్టు తెలుస్తున్నది

తక్కువ శక్తివంతమైన యంత్రాల ఉత్పత్తి ప్రాతిపదికపై రామచంద్రాపురం ఫ్యాక్టరీని రూపొందించడం జరిగింది. కాని ఇప్పుడు అసలు ఉద్దేశం మార్పు చెందినకారణంగా, ఎక్కువ శక్తివంతమైన యంత్రాలు అవసరమైనాయి అందువల్ల ఫ్యాక్టరీలో ఎక్కువ శక్తివంతమైన యంత్రాల ఉత్పత్తికి సంబంధించిన సాంకేతిక విషయాలను పరిశీలించాలని భారీవిద్యుత్ పరికరాల సంస్థ నిశ్చయించి. ఫ్యాక్టరీ స్థాపనలో సహకరిస్తున్న చెకోస్లవేకియా నిపుణులతోసంప్రతిస్తున్నది.

వస్తువులను తరలించడ లేదని హామీ

ఈ సవరణల పలితంగా ఫ్యాక్టరీ నిర్మాణానికి చాలా ఆలస్యం కలిగే పక్షంలో. అక్కడ ముడిసరకులు పడిమూలిగేబదులు వాటిలో కొన్నింటిని తిరుచురపల్లి ఫ్యాక్టరీ నిర్మాణంలో ఉపయోగించవచ్చునన్న ఉద్దేశ్యంలో శ్రీ మాధుర్ అనధికారంగా చెప్పారని రామచంద్రాపురం ఫ్యాక్టరీస్థలంనుండి వస్తువులను తరలించలేదనీ, వాటిని తరలించడానికి సంకల్పించలేదనీ కూడా వివరించారు

లెనిన్‌గ్రాడ్ ప్రొఫెసర్ హైదరాబాద్ రాక

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (పి టి ఐ)

ఇండియా, రష్యా ప్రభుత్వాల మధ్య ఏర్పడ్డ ఒప్పందం కింద లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ బి యస్ మిరోనాడ్ నేడిక్కడికి అరుదెంచారు ఒక సంవత్సరంపాటు ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వుంటారు జియోఫిజిక్స్‌లో ఈయన నిపుణుడు

ఇబ్రహీమ్ పట్నం చెరువులో విమానం కూలి విద్యార్థి దుర్మరణం

హైదరాబాద్ ఫిబ్రవరి 10

హామిద్ రజాఖాన్ అను విద్యార్థి నేడిక్కడ విమాన ప్రమాదంలో మరణించాడు ఇతని వయస్సు 21 సంవత్సరాలు అన్వారుల్ ఉలూం కాలేజీలో బి యస్. సి. చదువుతున్నాడు ఇక్కడికి 16 మైళ్ళ దూరంలో గల ఇబ్రాహీంపట్నం చెరువులో తాను వయనిస్తున్న విమానం పడటం కారణంగా ఈ విద్యార్థి మృతి చెందాడు.

అతని సహచరుడు వాడి అలీఖాన్ (22 ఏళ్ళు) ఈ ప్రమాదంనుండి బయటపడ్డాడు. ఇతను గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థి.

మృతిచెందిన యువకుడు ఆ విమానం నడుపుతున్నాడని. ఉదయం 7-30గంటలకు దేశంపేట విమానాశ్రయం నుండి తన సహచరునితో సహా బయలు దేరాడనీ తెలుసున్నది ఈవిమానం ఫ్లయింగ్ క్లబ్‌కు చెందినదని తెలియవచ్చింది. నిర్ణీత కాలం ప్రకారం ఈ విమానం ఉదయం తొమ్మిది గంటల కల్లా తిరిగి రావలసివుండింది అయితే ఆ సమయానికి పైలెట్ నుండి ఎట్టి సమాచారం అందకపోవటంవల్ల విమానం కోసం ఫ్లయింగ్ క్లబ్ అధికారులు అన్వేషించటం ప్రారంభించారు.

ఈ విషాదకర సంఘటన జరిగినస్థలం నర్సాపూర్ కొండ ఒక ఆర్. టి. సి డైవర్ వుండినాడు హామిద్ రజాఖాన్‌ను రక్షించడానికై అతను చేసిన ప్రయత్నం విఫలమైంది. ఈ ప్రమాదం జరిగిన కొద్ది సేపటికి ఈ విషయాన్ని దేశంపేట విమానాశ్రయం అధికారు

మిగతా 3 వ పేజీలో

'లొంగుబాటు' కాంగ్రెసు విధానాలలో అంతర్భాగమైపోయింది

జనసంఘం అధ్యక్షుని విమర్శ

కలకత్తా ఫిబ్రవరి 10

లొంగుబాటు అనేది కాంగ్రెసు విధానాలలో ఒక అంతర్భాగమైపోయిందని అఖిలభారత జనసంఘం అధ్యక్షుడు డాక్టరు రఘువీర్ నేడు ఇక్కడ విమర్శించారు

ఆయన ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ పై విధంగా భారత ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ తీర్మానాన్ని ఆమోదించినట్టు భారత ప్రతినిధి వర్గానికి తక్షణమే తెలిపారు అంతటభారత ప్రతినిధి వర్గం మహాసభ ధనంలో ప్రవేశిస్తూ ఉండగా అధ్యక్షునితో సహా ప్రతినిధులు యావన్మంది ఉత్సుకతతో హర్షధ్వానాలు చేశారు

ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో శాంతిదానను లొంగిపోయే నిమిత్తం మహాసభ అధ్యక్షుడు శ్రీ ఆస్కారీ కాంబోర్, ప్రధాన కార్యదర్శి యూసఫ్ ఎల్ సాదాత్ ఉభయులూ మూడురోజులు రాత్రింబవళ్లూ కష్టపడారు ఈ విషయంలో ఎట్టి అంతరాయమూ కలిగించవదని చైనా ప్రతినిధి వర్గం నిశ్చయపరచారు

భారత ప్రతినిధి వర్గం నేడు సభాభవనంలో ప్రవేశించగా చైనా ప్రతినిధులు నెత్తం లేని విలబడి హర్షధ్వానాలు చేశారు

"ఈ మహాసభ వినయపూర్వకమైనదిగా సమైక్యంగా ఉన్నాము" అని అధ్యక్షుడు అన్న సందర్భంలో ఆసియా ఆఫ్రికన్ వర్గీకరణ వారు

ఈ మహాసభ నేటి రాత్రితో ముగుస్తుంది అలీయాలో మరో సమావేశం జరుగుతుంది.

మోపీ మహాసభలో ఇండియాకు ఘనవిజయం

కొలంబో ప్రతిపాదనలపై అరబ్ రిపబ్లిక్ తీర్మానానికి హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవ మోదం

మోపీ ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించాలని ఇరు దేశాలనూ విజ్ఞప్తి చేస్తూ ఐక్య అరబ్‌రిపబ్లిక్ ప్రతిపాదించిన తీర్మానాన్ని హర్షధ్వానాల మధ్య నేటి సాయంత్రం ఏకగ్రీవంగా ఆమోదించడంతో ఆసియా ఆఫ్రికా రాజ్యాల మహాసభలో ఇండియాకు ఘన విజయం సిద్ధించింది

ఐక్యఅరబ్ రిపబ్లిక్ తీర్మానాన్ని ఆమోదించినట్టు భారత ప్రతినిధి వర్గానికి తక్షణమే తెలిపారు అంతటభారత ప్రతినిధి వర్గం మహాసభ ధనంలో ప్రవేశిస్తూ ఉండగా అధ్యక్షునితో సహా ప్రతినిధులు యావన్మంది ఉత్సుకతతో హర్షధ్వానాలు చేశారు

ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో శాంతిదానను లొంగిపోయే నిమిత్తం మహాసభ అధ్యక్షుడు శ్రీ ఆస్కారీ కాంబోర్, ప్రధాన కార్యదర్శి యూసఫ్ ఎల్ సాదాత్ ఉభయులూ మూడురోజులు రాత్రింబవళ్లూ కష్టపడారు ఈ విషయంలో ఎట్టి అంతరాయమూ కలిగించవదని చైనా ప్రతినిధి వర్గం నిశ్చయపరచారు

భారత ప్రతినిధి వర్గం నేడు సభాభవనంలో ప్రవేశించగా చైనా ప్రతినిధులు నెత్తం లేని విలబడి హర్షధ్వానాలు చేశారు

"ఈ మహాసభ వినయపూర్వకమైనదిగా సమైక్యంగా ఉన్నాము" అని అధ్యక్షుడు అన్న సందర్భంలో ఆసియా ఆఫ్రికన్ వర్గీకరణ వారు

ఈ మహాసభ నేటి రాత్రితో ముగుస్తుంది అలీయాలో మరో సమావేశం జరుగుతుంది.

గతానుభవం దృష్ట్యా చైనాపట్ల ప్రమత్తత ముప్పుచేయు: రక్షణ మంత్రి చవాన్ హెచ్చరిక

బొంబాయి ఫిబ్రవరి 10 (పి.టి.ఐ.)

ఒక సారి కలిగిన అనుభవం దృష్ట్యా చైనా ఎప్పుడైనా తిరిగి మన దేశంపై దాడి జరుపవచ్చునని, ఆ ప్రమాదాన్ని దేశం విస్మరించరాదని రక్షణ మంత్రి శ్రీ వై.బి. చవాన్ నిన్న హెచ్చరించారు.

తమ సేనల ఉపసంహరణ గురించి చైనా ఎక్కువగా ప్రచారం చేస్తున్నప్పటికీ, తాము తిరిగి దాడి జరిపే అవకాశం లేకపోలేదని చారుచెప్పిన మాటలను మనం గుర్తుంచుకోవాలని శ్రీ చవాన్ చెప్పారు.

"ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో యువజనుల కర్తవ్యం" "నేటి సాంఘిక ధర్మాలు" అనే రెండు అంశాలపై పౌర రక్షణ సంఘం జాతీయ యువజన సమాఖ్య ఏర్పాటు చేసిన గోష్ఠులను ప్రారంభిస్తూ రక్షణ మంత్రి పైవిధంగా అన్నారు.

చైనా పట్ల భారతీయులు అప్రమత్తతతో వ్యవహరించాలనీ, వారు హిమాలయ ప్రాంతం పరిహద్దులలోకి వచ్చినది కేవలం ఆటవిడుపు కోసం కాదనీ, భారతీయులకు గుణపాఠం నేర్పడానికి వచ్చినట్టు వారేచెప్పారని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

పనామా కాలువ యూనివర్సిటీ రెక్టార్ అధ్యక్షత వహించారు. జాతీయ యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రామకృష్ణ బజాజ్ ఈ గోష్ఠుల ఉద్దేశాలను వివరించారు.

చరిత్రలో అపూర్వఘట్టం

చైనా దురాక్రమణ సమస్యను నిష్పక్షపాత బుద్ధితో పరిశీలించాలని యువతీ యువకులను శ్రీ చవాన్ కోరారు. అంతర్జాతీయ సంఘటనల దృష్ట్యా పరిహద్దు సమస్యను పరిశీలించడం సమంజసమని శాసన వ్యక్తి గతంగా భావిస్తున్నట్టు పేర్కొంటూ, గత అక్టోబర్, నవంబర్ నెలలు చరిత్రలో అపూర్వ ఘట్టమనీ, సోవియెట్ యూనియన్ తన మిత్రులను ఉపసంహరించుకోవలసిన విధంగా క్యూబా వ్యవహారం పరిణమించిందని ఆయన వివరించారు.

క్యూబా వ్యవహారం తర్వాత కమ్యూనిస్టు ప్రపంచంలో మార్పు వచ్చిందనీ, మాస్కో పెకింగ్ విభేదాల ప్రభావం ప్రపంచంపై తీవ్రంగా ఉండగలదని తాను అభిప్రాయపడుతున్నట్టు ఆయన చెప్పారు

ఈ పరిణామాల దృష్ట్యా అమెరికా-రష్యాలు ఏదో ఒక విధమైన అంగీకారానికి రాక తప్పదనీ, ఆ రూపంగా శాంతియుత సహజీవనం గురించిన కలలు కొంత వరకు సఫలం కావచ్చునని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

జాతీయ రక్షణ నిధి కేంద్ర ఖాతాకు 39కోట్ల 93 లక్షలు వసూలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

జాతీయ రక్షణ నిధి కేంద్ర ఖాతాకు నేటివరకు అందిన మొత్తం నిధులు 39 కోట్ల 93 లక్షల రూపాయలు బ్రిటన్ నుండి అందిన 27 లక్షలు ఇతర దేశాలనుండి అందిన 40 లక్షలు రూపాయిలు కూడా పై మొత్తంలో చేర్చబడ్డాయి బంగారమూ బంగారం అభరణాల రూపంలోనూ అందిన విరాళాలు 14. 20. 440. గ్రాములు. ఇవి 1, 26, 110 తులాల బంగారానికి దాదాపు సమానం

తవాంగ్ బౌద్ధాలయ నిధులు సురక్షితం

మోంపా ప్రజల చతురత

షిల్లాంగ్, ఫిబ్రవరి 10 (పి. టి. ఐ.)

తవాంగ్ బౌద్ధ విహారానికి చెందిన కొన్ని అమూల్యమైన నిధులను మోంపా తెగవారు చైనా చేతుల్లో పడకుండా కాపాడారు.

అక్కడిలామాలు చైనా సేనల ఆక్రమణ సందర్భంగా పట్టణాన్ని ఖాళీ చేసినప్పుడు అన్ని వస్తువులు వదిలేసి వెళ్ళారు చైనావారు వాటిని దోచుకుంటారని ఊహించి మోంపా ప్రజలు ఆనిధులను తీసి రహస్యపు ప్రదేశంలో దాచిఉంచారు. చైనీయులు ఎన్నివిధాల ప్రశ్నించినా భయపెట్టినా లాభంకలుగలేదు

ఇప్పుడు చైనావారు వెళ్ళిపోయారు. గనుక మోంపా తెగలవారు లక్షకు పైగా విలువచేసే ఆనిధులన్నింటినీ తవాంగ్ రాజకీయాధికారికి సమర్పించారు

"విప్లవ ప్రభుత్వం తటస్థ విధానాన్ని అవలంభిస్తుంది"

ఇరాక్ రాయబార కార్యాలయం ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 10 (రాయిటర్)

ఇరాక్‌లో నూతనంగా ఏర్పడ్డ విప్లవ ప్రభుత్వం, తటస్థ విధానాన్ని అవలంబిస్తుందని అంతర్జాతీయంగా తమ దేశానికి ఉన్న బాధ్యతలను గౌరవిస్తుందని, ఇక్కడి ఇరాక్ రాయబార కార్యాలయం నిన్న ప్రకటించింది.

ఇరాక్‌లోని విదేశీయుల ప్రాణాలకు ఆస్తులకు ఎట్టి ప్రమాదం వాటిల్లకుండా ప్రభుత్వం రక్షణ నిస్తుందని, పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని ఆ ప్రకటనలో ఉన్నది.

గత బుధవారంనాడు సికిందరాబాద్‌తో "మెస్సర్స్ ఆటోఫిన్స్ లిమిటెడ్" షో రూములకు రవాణా కార్మికశాఖా మంత్రి శ్రీ బి. వి గురుమూర్తి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

లడఖ్‌పై హక్కు భుక్తంచేసుకోడానికి చైనాయత్నం

సింకియాంగ్, టిబెట్‌లలో-లండన్ సరిహద్దు ఇండియా-చైనా సరిహద్దులోని మిగిలిన భాగానికి అనుగుణంగా వుంది. అనుభారత దేశంలోని సింధునది పరివాహం వెంటవుండే ఆ సరిహద్దు బ్రిటిషర్లు పృష్ఠంచినదికాదు. అంతర్జాతీయ సరిహద్దులప్రదాయంలోవున్నది బర్మా-చైనా-నేపాల్ చైనా సరిహద్దులందు రుదాహరణలు ఈ సంప్రదాయ సిద్ధంగా వస్తున్న భూటాన్-టిబెట్ సరిహద్దు కూడ యిందుకు వుదాహరణగా పేర్కొనవచ్చు చైనా చెప్పే సరిహద్దు పరస్పర విరుద్ధమైనది. నదులు, కొండలు, పరుస్సులు మధ్యవంకర టాకరులో కూడి వున్నట్టిది.

పదవ శతాబ్దపు నాటిది

టిబెట్, సింకియాంగ్‌లలో భారత దేశ సరిహద్దు కనీసం పది దశాబ్దాల నాటిది. ఉభయ పక్షాలు ఆ సరిహద్దును కొలది శతాబ్దాల క్రిందటే అంగీకరించాయి. అక్సాయ్‌చిన్ లింగ్జితాంగ్‌లు భారత ప్రాంతాలని చైనీస్ తదితరులు పటాలు, యాత్రికుల వివరణలు, మొదలైనవన్నీ నిరూపిస్తున్నాయి. ఇంకా దక్షిణాన సంప్రదాయ సిద్ధమైన సరిహద్దు అంతటా, సియాన్గువాను దెమ్‌చోక్-టూషిగాంగ్, ఇమిన్ కనుమల ద్వారా వెళుతున్నది.

పదిహేడవ శతాబ్దంలో రచించిన లడక్ రాజుల వంశ చరిత్రలో, లడక్ రాజ్యాన్ని సోదరులుపంచుకుంటున్నట్టూ జ్యేష్ఠుడుమారుడికి లడక్ ప్రాంతం వచ్చినట్టు చానికి దెమ్‌చోక్, ఇమిన్ కనుమలు సరిహద్దులనీ పేర్కొనబడింది. పదిహేడవ శతాబ్దంలోకూడ దెమ్‌చోక్ లడక్ ప్రాంతమేనని అందులో పేర్కొనబడింది.

1715-16 ల మధ్య రెహ్‌నుంచి లాసా వరకూ యాత్రచేసిన దెసూర్ మతగురువు ఇచోలీటో డెసిడెరి టూషిగాంగ్, లడక్ సరిహద్దులో వున్నదనీ, దానికి మరింత ఉత్తరంగా వున్న దెమ్‌చోక్ లడక్‌లో భాగమని తెలియజేశారు.

1820 లో ఆ ప్రాంతాన్ని దర్శించిన జేమ్స్‌బాయ్ యుఫేజర్ దెమ్‌చోక్ లడక్ సరిహద్దులో వున్నదనీ, టూషిగాంగ్ టిబెట్టులో వున్నదనీ తెలియజేశారు

మరింత ఉత్తరాన సరిహద్దు చుయ్‌సాంగ్ 1873 జాగుసరిసన వున్నదని భారత యాత్రికుడు సాయిన్ సింగ్ అంతకంటే ఉత్తరాన అది లంకాశనుమ ద్వారా వెళ్ళినదని, పేర్కొన్నారు.

చైనాపటాలు భారతీయవాదాని అనుగుణంగా ఉన్నాయి.

20 వ శతాబ్దానికి పూర్వం సింకియాంగ్ రాష్ట్రం దక్షిణానగల కుయిన్‌లున్ వరకూ విస్తరించలేదనీ, అట్టి సందర్భంలో యింకా దక్షిణాన గల అక్సాసాయ్‌చిన్ లోకలిపివున్నదనడంలో అర్థంలేదని చైనా పటాలే నిరూపిస్తున్నాయి. ఆరవశతాబ్దంలో రచించబడిన పంటలో కుయిన్‌లున్ సర్వశాలు సింకియాంగ్ దక్షిణ సరిహద్దు అని చూపబడింది.

1762 లో ప్రచురింపబడిన "సామ్రాజ్యంలోని పశ్చిమ ప్రాంతాల పటాల సంపుటి" లోని అన్ని పటాలలో సింకియాంగ్ భారత దేశం చేప్పే సరిహద్దు సరకూ విస్తరించ లేదని చూపబడింది. 1935 లో పెకింగ్ విశ్వవిద్యాలయం ప్రచురించిన పటంలో సింగ్‌లోజ వంశీయుల కాలంలో చైనా గరిష్ట విస్తరణ అంటే 1911 కు పూర్వం చిత్రించే పటంలో సింకియాంగ్ అక్సాయ్‌చిన్ ప్రాంతంలో లేదు.

లడక్‌లోని పాయిగు గ్రామాల ప్రజలు అక్సాయ్‌చిన్, లింగ్జితాంగ్ అంతకు దక్షిణానగల ప్రాంతాలలోని వరస్సునుంచే ఉప్పు తయారు చేసేవారు. ఇప్పుడుకమవని చైనా చేప్పే యీ ప్రాంతాలు భారత గ్రామాల ప్రజల పశువుల మేసేమేసి వచ్చిన బయళ్లు: ఆ ప్రాంతాలలో ఏ కారీలకు కాశ్మీరు అధికారులు పేటకు అనుమతి పత్రాలు యిచ్చేవారు.

లడక్—టిబెట్టు సరిహద్దును భాయ పరుస్తూ 1684 లోనూ 1842లోనూ ఆ రెండు దేశాల ఒప్పందాలు చేసుకున్నాయి. 1684 లో చేసుకున్న ఒప్పందానికి లడక్-టిబెట్‌లు భాగస్తులు కాగా, 1842లో చేసుకున్న ఒప్పందానికి టిబెట్-చైనాలు భాగస్తులు.

1847 జనవరిలో కాంటన్‌లోని చైనా ప్రభుత్వ కమీషనర్ బ్రిటిష్ ప్రభుత్వానికి యిలా వ్రాశారు. "లడక్, టిబెట్ ల మధ్య సరిహద్దు నిర్దుష్టంగానూ, నిర్దిష్టంగానూ నిర్ణయించబడివుంది. ప్రాచీనకాలం నాటినుంచివస్తున్న యీ యేర్పాటును అనుసరించడమే మంచిది. వాటిని నిర్దేశించడానికి అదనపుచర్యలు తీసుకోకుండా వుండడమే మేలు.

"లడక్ టిబెట్‌ల మధ్య సరిహద్దు యథాపూర్వం వుండాలని" 1852లో

డాక్టర్ కె. గోపాలాచారి

డైరెక్టరు, కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ శాఖాపరమైన చారిత్రక వ్యవహారాల విభాగం,

స్థానాధికారులమధ్యకుదిరిన ఒప్పందం నిర్దేశించింది.

1899లో బ్రిటిష్ ప్రభుత్వం సంప్రదాయ సిద్ధమైన సరిహద్దుల వివరాలను ప్రకటించింది. దానినిబట్టి, అక్సాయ్‌చిన్ ప్రాంతం పూర్తిగా భారత భూభాగమేనని స్పష్టమవుతోంది.

భారత పాలనాధికారం

చైనా యిప్పుడు తమవని వాదిస్తున్న లడఖ్ ప్రాంతాలు సంప్రదాయ సిద్ధంగామా, పంథుల ప్రకారమూ భారత దేశంలో భాగమేకాకుండా వాటి పాలనాధికారం సర్వదా భారతీయాధికారుల చేతుల్లో వుంది. 1901 వరకూ యీ ప్రాంతాలు గిలిట్, బాల్టిస్తాన్, లడఖ్‌లతో కూడిన సరిహద్దు జిల్లాలో భాగం ఆ తరువాత అది గిల్టిట్ లడఖ్ జిల్లాలుగా విభజింపబడాయి. లడఖ్ జిల్లాలో స్కార్దూ, కార్గిల్, లడఖ్ తాలూకాలున్నాయి. అక్సాయ్, లింగ్జితాంగ్, చెంగ్ చెన్మో చైనా యిప్పుడు తమవని చెబుతూన్న వాటి దక్షిణ ప్రాంతాలూ-యివి లడఖ్ తాలూకాలో భాగం.

ఈ ప్రాంతాలు భారత పాలనాధికారం క్రింద వున్నాయని రెవిన్యూ వివరాలు కూడా నిరూపిస్తున్నాయి సరిహద్దు వరకూ అన్ని నివాస ప్రాంతాలలోనూ భారత ప్రభుత్వమే కిస్తీలు వసూలు చేసేది.

ఇక, జనావాసం లేని ప్రాంతాలు రెవిన్యూ పటాలు చూడ్డాయి. ఆ ప్రాంతాలలో పరకుల మార్గాలపైన భారత ప్రభుత్వమే హక్కు చెలాయించేది.

సంప్రదాయ సిద్ధంగా వస్తున్న సరిహద్దు రేఖ వరకూ క్రమబద్ధమైన రెవిన్యూ సెటిల్‌మెంటు 1860-65లో జరిగింది. అప్పుడప్పుడు ఆ సెటిల్‌మెంటు పరిశీలించబడుతూ ఉండేది. రెవిన్యూ ఎసెస్‌మెంట్ నివేదికలో శాంతి దెమ్‌చోక్ ఘుసూల్ గ్రామాలతో సహా 110 గ్రామాల జాబితాలున్నాయి. ఈ సరిహద్దు సుస్పష్టంగా వుందనీ 1908 నాటి నివేదికలో వ్రాశారు.

దెమ్‌చోక్, స్పాంగూర్ పాలగాంగ్, చాంగ్ చెన్ మొదలగాలోని కొన్ని ప్రాంతాలు ఎన్నడూ సంరక్షణ కేంద్రాలుగానూ, రక్షిత ప్రాంతాలుగానూ ప్రకటిస్తూ కాశ్మీరు ప్రభుత్వం 1941లో రుచట్టం చేసింది.

అధికారులూ సర్వే బృందాలూ ముఖ్యముగా 11—1949 సంవత్సరాల మధ్య సంప్రదాయసిద్ధమైన సరిహద్దు వరకూ ఉత్తరం తూర్పుదిశలలోవున్న ప్రాంతాలలో పర్యటించేవి.

భారత ప్రభుత్వ అధికారం యీ ప్రాంతాలన్నిటికీ విస్తరించి వుండేదని అధికార నివేదికల వలన సర్వే బృందాల పటంల వలన కేటుతెల్లమవుతోంది. ఇందుకు సంబంధించిన భారతీయ చట్టానికి ఎంతో విస్తృతమైనసాన్నిహిత్యం అధికారులు పేటకు అనుమతి లున్నాయంటే, 1960 లో భారత చైనా అధికారుల సమావేశంలో వాటిలో కొన్ని సాక్ష్యాలను మాత్రమే ఉల్లేఖించ వీలయింది

చైనావాదంలో వైరుధ్యాలు

చైనా వాదంలోని వైరుధ్యాలలో మచ్చుకు కొన్నిటిని నేను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను.

లడఖ్ రాజుల క్రానికల్, పౌరాణిక జేబు పాలనపాటి అధికార చరిత్ర 17వ శతాబ్దంలో లడఖ్ మొగలాయి సామ్రాజ్యంలో భాగమని అని నిరూపిస్తున్నాయి. టిబెట్ విస్తృతమైన సాక్ష్యాన్ని లెక్కలోకి తీసుకోక. లడఖ్ ప్రాంతం 19వ శతాబ్దం మధ్య వరకూ టిబెట్‌లో భాగమని చైనా మొండివాదం చేస్తూనేవుంది అదే సమయంలో లడఖ్, టిబెట్‌ల మధ్య వారు చూపుతున్న సరిహద్దు సంప్రదాయ సిద్ధమైనదని వారు వాదించారు లడఖ్ టిబెట్‌ల మధ్య పాలనా జరిగే పరస్పర బహూకరణాలు టిబెట్‌కు లడఖ్ చెల్లించే కప్పం అని వారి పిడివాదం.

1842 నాటి సంధి నిర్యుద్ధ సంధి మాత్రమే అని వారు అన్నారు. కాని లడఖ్ టిబెట్‌ల మధ్య సరిహద్దు సుస్పష్టమైనదనీ. సంధిలో కూడా అది ధృవపరచబడిందనే విషయాన్ని వారు వివరించారు

1899లో భారత ప్రభుత్వం చైనాకు పంపిన లేఖలో లడఖ్ ఉత్తర సరిహద్దు కుయెన్‌లూన్ శ్రేణిగుండా వుందని స్పష్టంగా పేర్కొనబడగా, అది భారత ప్రభుత్వ ప్రతిపాదన మాత్రమేనని చైనా వాదించింది.

తమ వాదాన్ని బలపరుచుకు నేందుకు వారు చైనా పటాలను చూపుతూనే, భారత బృందం చూపిన చైనా పటాలను పాతవనీ, చెత్తనీ చైనా కొట్టి వేసింది.

భారత ప్రభుత్వ గెజిటీర్ అధికారకం కాదని చెబుతూ, చైనా అందులో భాగాలనే తమ వాదాన్ని సమర్థించుకు నేందుకు ఉల్లేఖించింది.

అక్సాయ్‌చిన్ ప్రాంతంలో చైనా పన్నులు వసూలు చేసేదన్న వాదానికి చైనా ఋజువు చూపలేక పోయింది.

అధికార చైనా సర్వే బృందాలు అక్సాయ్‌చిన్ ప్రాంతంలో పర్యటించాయని చైనీయులు గట్టిగా వాదించారు. కాని, వారు చూపిన పత్రాలలో సింకియాంగ్‌కు నైఋతి, వాయవ్య సరిహద్దులలో మాత్రమే యీ సర్వేలు జరిగాయని వుంది. అక్సాయ్‌చిన్ ఆ ప్రాంతానికి దక్షిణాన వుంది.

మొత్తం మీద. వాస్తవాలన్నీ కొల్లలుగా భారత సజావువుంటే, చైరుద్ధ్యాలూ, విపర్యాసాలూ చైనా వజాన కోకొల్లలుగా వున్నాయి.

(ఆకాశవాణి సౌజన్యంతో)

చైనాతో సంప్రతింపులు అనుచితం

శత్రువును గెంటివేయడానికి దేశంసిద్ధంగా ఉన్నదని జనసంఘం నాయకుని ప్రకటన

కలకత్తా ఫిబ్రవరి 10 (పి టి ఐ)

భారత భూభాగం నుండి చైనా సేనలను గెంటివేయుటకు దేశం సిద్ధంగా ఉన్నప్పుడు కొలంబో సమావేశం ప్రతిపాదనను అంగీకరించడం తప్పిదమని పార్లమెంటులో జనసంఘ గ్రూపు నాయకుడు శ్రీ ఎ.బి. వాజిపాయి నిన్న విమర్శించారు

శ్రీ వాజిపాయి ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రజలు ఐక్యకంఠంతో ప్రభుత్వం వెనుక నిలిచి ఉన్నారనీ, దురాక్రమణదారులపై తీవ్ర చర్యలు గైకొనాలని కోరారు.

ప్రజల సహకారాన్ని సక్రమ పద్ధతిలో వినియోగించకుండా ప్రధాన మంత్రి బలహీనత ప్రదర్శించినపక్షంలో, అది దేశానికి అవమానకరంగా పరిణమించగలదని ఆయన విమర్శించారు

భారత భూభాగంలో చైనా సేనలు ఇప్పటికీ ఉన్నవనీ, అట్టి చైనాతో సంప్రతింపులు పనికి ఉండరాదని జనసంఘం నాయకుడు చెప్పారు.

యుద్ధకృషిలో ప్రాగా కార్మికుల ప్రముఖ పాత్ర

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ప్రాగాటూల్స్ కార్పొరేషన్‌లో రక్షణ ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నవి ఆయుధాల తయారీలో అనుభవం ఉన్న చాలా మంది కార్మికులను రక్షణశాఖ కర్మాగారాలలో పనిచేయడానికి తిరిగి అప్పుడే పిలిపించారు.

అదనపుగంటలు పనిచేయడం ద్వారా వచ్చిన వేతనాలను రక్షణనిధికి యివ్వడమే గాక, తమ రక్షాన్ని కూడా విరాళంగా యివ్వడానికి చాలా మంది కార్మికులు, స్థానికంగా ఉన్న బ్లిడ్ బ్యాంకులతో తమ పార్లను నమోదు చేసుకుంటున్నారు.

దీనితో సంతృప్తి చెందక ఐ. యన్. టి. యు. సి అధ్వర్యాన కొంత మంది కార్మికుల బృందం ఇంటింటికీ తిరిగి రక్షణనిధి సేకరణ ప్రారంభించారు.

ఇంత వరకూ 888,58 రూపాయలను కార్మికమంత్రి శ్రీవి. వి.గురుమూర్తికి కవాడిగూడా వద్ద నిన్న సత్కారం చేసిన ఉత్సవంలో సమర్పించారు.

గ్రామీణ వలంటీరు దళాల పథకాన్ని గూర్చి చెబుతూ 41 మంది దళపతులకు వ్యాయామం, సామూహిక విద్య, గ్రామ రక్షణ. అధికోత్పత్తుల విషయంలో శిక్షణ గరపారని వారన్నారు.

దృఢ శరీరులైన యువకులందరూ వలంటీరు దళాల్లో చేరడానికి తమంతకామే ముందుకు వస్తున్నారనీ కోదాడు మహిళా మండలిగూడా వలంటీరు దళంలోచేరి రక్షణ లేబరు బ్యాంకు ద్వారా పనిచేయడానికి ప్రతినగైకొన్నదని తెలిపారు.

జిల్లాకు ప్రాంతంలో 41 లేబర్ బ్యాంకులను తెరువనున్నారని శ్రీ నాగేశ్వరరావు తెలిపారు. కోదాడు డిఫెన్స్ లేబర్ బ్యాంకు వారు రు, 5000 విలువ చేసే ఒక మురుగు కాలువను నిర్మించాలని నిశ్చయించారు.

ఆరు పడకలు గల ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించేందుకై కోదాడు గ్రామస్థులు రు. 6000 రొక్కాన్నీ, రెండెకరాల భూమినీ దానమిచ్చారు. ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి రు. 4000 ల వరకూ కలనుగూడా విరాళ మివ్వాలని నిశ్చయించారని వారు తెలిపారు.

కోదాడు రక్షణసంఘం 41 వేల నిధి సేకరణ

నల్లగొండ, ఫిబ్రవరి 9 (ఎ.ఎన్.ఎస్)

పౌర రక్షణ సంఘం ఇంతవరకు రు 41000 నిధి సేకరించిందని కోదాడు బ్లాకు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు తెలిపారు.

గ్రామీణ వలంటీరు దళాల పథకాన్ని గూర్చి చెబుతూ 41 మంది దళపతులకు వ్యాయామం, సామూహిక విద్య, గ్రామ రక్షణ. అధికోత్పత్తుల విషయంలో శిక్షణ గరపారని వారన్నారు.

దృఢ శరీరులైన యువకులందరూ వలంటీరు దళాల్లో చేరడానికి తమంతకామే ముందుకు వస్తున్నారనీ కోదాడు మహిళా మండలిగూడా వలంటీరు దళంలోచేరి రక్షణ లేబరు బ్యాంకు ద్వారా పనిచేయడానికి ప్రతినగైకొన్నదని తెలిపారు.

జిల్లాకు ప్రాంతంలో 41 లేబర్ బ్యాంకులను తెరువనున్నారని శ్రీ నాగేశ్వరరావు తెలిపారు. కోదాడు డిఫెన్స్ లేబర్ బ్యాంకు వారు రు, 5000 విలువ చేసే ఒక మురుగు కాలువను నిర్మించాలని నిశ్చయించారు.

ఆరు పడకలు గల ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించేందుకై కోదాడు గ్రామస్థులు రు. 6000 రొక్కాన్నీ, రెండెకరాల భూమినీ దానమిచ్చారు. ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి రు. 4000 ల వరకూ కలనుగూడా విరాళ మివ్వాలని నిశ్చయించారని వారు తెలిపారు.

పంచాంగం

సోమవారం

11-2-1963

శ్రీశుభకృత్ సంవత్సర మాఘ బహుళ తదియ రాత్రి 12-29 వరకు, పుష్య ఉదయం 8-1 వరకు, వర్జ్యం పగలు 3-57 మొదలు 5-43 వరకు.

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు తేజి. ధ్రవ్యాలు తేజి. నూనెదినుసులు నిలకడ, తెలుపు,ధాన్యాలు కందులు చురుకుగా ఉండును.

రైతులకు:- నూతన పనులు ప్రారంభించుటకు, బావులు త్రవ్వుటకు, ఎరువులు తోలుటకు, కోతలు, చెట్లుకొటుటకు అనుకూలము.

మంచి చెడలు:- పెట్టుబడులు పెంచుటకు, యంత్రములు, వాహనములు కొనుటకు. అమ్ముటకు. స్థిరాస్తి లావాదేవీలకు శుభ కార్యాలకు ప్రయాణాలకు, గృహప్రవేశములకు అనుకూలము తొందరపాటు పనికిరాదు.

అదృష్ట సంఖ్యలు:- 2-4-7.

సహకార వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు జరపాలి

కోఆపరేటివ్ రిజిస్ట్రార్ల మహాసభ సిఫార్సు

లక్నో, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ.)

సహకార వ్యవసాయక్షేత్ర కార్యక్రమాన్ని అమలుపరచాలని, దీనికి సంబంధించిన ఆర్థిక పరిపాలన, నిర్వహణల విషయంలో కలిగే ఇబ్బందులను తొలగించాలని, గత రెండు రోజులుగా ఇక్కడ సమావేశమయి నిన్న ముగిసిన సహకార సంఘ రిజిస్ట్రారుల మహాసభలో ప్రతినిధులు ఈ సిఫార్సుచేశారు.

చిన్నకారు రైతుల వ్యవసాయోత్పత్తిని అధికం చేసేందుకు సహాయకారిగా ఉన్నందున, ఈ సహకార వ్యవసాయక్షేత్ర కార్యక్రమం జాతీయ ప్రధాన శిక్షణగా ఒక ముఖ్యాంశంగా ఉన్నదని, కాని దీనికి సంబంధించిన కృషి మందగించి నడుస్తున్నదని ఈ సభలో పేర్కొన్నారు.

పట్టణాలు నగరాలలో వినిమయ దారుల సహకారసంఘాలను అమలు పర్చడంలో సాధించిన అభివృద్ధిని గురించి వీరు సమీక్షించారు

అత్యవసర పరిస్థితిదృష్ట్యా దేశంలో 20 హోల్డింగ్ పేలీ స్టోర్సులను ప్రైమరీ స్టోర్సుల ఏర్పాటును 1963-64 అంతానికల్లా పూర్తి చేయాలని వీరు సిఫార్సు చేసారు.

ఇరాక్ విప్లవప్రభుత్వానికి సిరియా పరిగణన

డమాస్కస్, సిరియా ఫిబ్రవరి 9

ఇరాక్ నూతన విప్లవ ప్రభుత్వాన్ని పరిగణిస్తూన్నట్టు సిరియా నేడు లాంఛనంగా ప్రకటించింది. (ఎ.పి.)

గోల్డు కంట్రోల్ ఉత్తరువు వల్ల ప్రజల వైఖరిలో మార్పు

శ్రీ మొరార్జీ వివరణ

వాదియార్, (గుజరాతు) ఫిబ్రవరి 10 (పి. టి ఐ)

బంగారు కంట్రోల్ ఉత్తరువు అమలుదానంగా ప్రజలలో వస్తున్న అభిప్రాయాలలో మార్పును తెచ్చిందని దీనివల్ల వారికి కొంత ఇబ్బంది కల్గినప్పటికీ, ప్రజాసంక్షేమమే ప్రభుత్వ కర్తవ్యం గనుక ఈ కంట్రోలును అదే అనులు పరుస్తుందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

ఇక్కడకు 15 మైళ్ళ దూరంలో, "కుంజ్‌రావ్" గ్రామంలో హోంగార్డుల శిక్షణా శిబిరం నిన్న (ఆదివారోజున) ఏర్పాటు చేసిన ఉత్సవంలో ఆయన ప్రసంగిస్తూ;-

హిట్లరుకు పట్టిన గతే ఫాసిస్టు విధానాలను అనుసరిస్తున్న చైనాకు కూడా పట్టగలదని అన్నారు.

రక్షణనిధి సహాయార్థం ఈ గ్రామాలలో వసూలు చేసిన 1714 గ్రాముల బంగారాన్ని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి ఈ ఉత్సవంలో సమర్పించారు.

నిధి సేకరణలో నల్లగొండ డివిజన్‌కు అగ్రస్థానం

నల్లగొండ, ఫిబ్రవరి 9 (ఎ.ఎన్.ఎస్)

నల్లగొండ జిల్లాలోని మూడు రెవిన్యూ డివిజన్‌లలోనూ నల్లగొండ రెవిన్యూ డివిజన్ 8 లక్షల 30 వేల రూపాయల రక్షణనిధిని సేకరించి ప్రథమ స్థానం ఆక్రమించింది.

ప్రజలు రక్షణనిధికి యథాశక్తి విరాళాలు ఇస్తున్నారనీ, కొందరు వడ్లూ గొర్రెల రూపంలో కూడా విరాళాలు ఇస్తున్నారనీ నల్లగొండ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ వి యయ్ అబ్బాస్ హుసేన్ నక్వి తెలిపారు.

ఇప్పటికి 79 వేల రూపాయలను ప్రోగు చేసిన సర్కిళ్లు పౌర రక్షణ సంఘం జిల్లా మొత్తంమీద అగ్రస్థానాన్ని సంపాదించుకొన్నదని కూడా వారు తెలిపారు.

నల్లగొండ జిల్లాలో జిల్లాపరిషత్ పరిధిలో పట్టికకు ఈదిగువ ప్రకారం ఉన్నది

సర్కిళ్ల వారీ రు. 79 081 నార్కెట్ పల్లి జిల్లా రు. 45000, నల్లగొండ జిల్లా రు. 33351, నాగారం జిల్లా, రు. 33.724, మునుగోడు రు 36 116, ఆత్మకూరు 29;139, పట్టణ మునిసిపాలిటీలు, నల్లగొండ రు 13840, సూర్యాపేట రు.34409 నల్లగొండ జిల్లాకా గ్రామాధికారులు రు. 912. రెవిన్యూ డివిజనాధికారి కార్యాలయ సిబ్బంది రు. 80.

తెనాలి సమీపంలో బస్సు ప్రమాదం

17 మందికి గాయాలు

తెనాలి, ఫిబ్రవరి 9 (పి. టి. ఐ)

తెనాలి నిలుమూరు బస్సుకు నిన్న ఉదయం ప్రమాదం సంభవించిన ఫలితంగా పదిహేడు కండక్టరుతో సహా 17 మంది గాయపడ్డారు తెనాలికిమూడు మైళ్ళు దూరంలో ఈదుర్ఘటన సంభవించింది.

గాయపడిన వారిని తెనాలి ఆసుపత్రిలో చేర్చారు అందులో ఒకరి పరిస్థితి తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

సూలు ధరల హెచ్చింపు పట్ల ప్రగడకోటయ్య నిరసన

విజయవాడ, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ.)

చేనేత పరిశ్రమలో ఉపయోగించే సూలు గరువు ధరలను ఇటీవల పెంచడం పట్ల ఆంధ్ర చేనేత కార్మికుల ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య నిరసన తెలిపారు.

కూచిపూడి నాట్య ప్రదర్శనంద్వారా ఐదులక్షల సేకరణ

కొచ్చెడ్‌పూర్, ఫిబ్రవరి 9

పరిశ్యార అంతర్జాతీయ నర్తకులు నాట్యాచార్య శ్రీకోరాడ నరసింహారావు, శ్రీమతి ఇంద్రాణి రహమాన్ తమ బృందముతో జాతీయ రక్షణనిధి సేకరణకు పిహారు. బెంగాలు రాష్ట్రాలలో పారిశ్రామిక నగరాలయిన దుర్గాపూర్, అసన్‌సోలు, ఆర్జా, మిడ్నాపూర్ నగరాలలో కూచిపూడి, భరత నాట్య ప్రదర్శనలు యిచ్చి సేకరించిన ఐదులక్షల రూపాయలు కొచ్చెడ్‌పూరు మెట్రాలాజికల్ ఇన్‌స్టిట్యూట్ థియేటరులో కూచిపూడి నాట్య ప్రదర్శనలు యిచ్చారు.

పిహారు సంగీత నాటక అకాడమీ కార్యదర్శి ఆయా పారిశ్రామిక నగరాలలో శ్రీకోరాడ, శ్రీమతి యింద్రాణి రహమాన్ బృందము యిచ్చిన నాట్య ప్రదర్శనం ద్వారా సేకరించిన మొత్తము 5 లక్షలు రూపాయిలు జాతీయరక్షణ నిధికై కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంకు అందజేశారు

శ్రీకోరాడ, శ్రీమతి ఇంద్రాణి తమ బృందంతో కలకత్తా నగరంలో ప్రదర్శనలిచ్చి జాతీయరక్షణనిధి సేకరించేందుకు త్వరలో వెళ్లుచున్నారు

బాగ్దాద్‌లో బ్రిటిష్‌దౌత్య కార్యాలయంపై కాల్పులు

లండన్, ఫిబ్రవరి 10 (రాయిటర్)

బాగ్దాద్‌లో నిన్న జరిగిన చెదురుమదురు కాల్పుల వల్ల అక్కడి బ్రిటిష్ రాయబార కార్యాలయంలోని ఇద్దరు బ్రిటన్‌లుగాయపడారు అని ఇక్కడి అధికార ప్రభాన కార్యాలయానికి అందిన వార్తల వల్ల తెలుస్తున

అరబ్ రాజకీయాలలో తిరిగి నాసర్‌కు కీలక ప్రాధాన్యం

కైరో, ఫిబ్రవరి 10 (పి. టి. ఐ)

ఇరాక్‌లో నూతనప్రభుత్వం ఏర్పడడంతో అరబ్ రాజకీయాలలో, ప్రెసిడెంట్ నాసర్‌కు తిరిగి అత్యంత కీలక ప్రాధాన్యత లభించిందని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

గత సెప్టెంబర్ 1961లో ఈజిప్ట్ సిరియా ఐక్యతకు విచ్ఛిత్తి కలిగిన చాటనుంది, ఆ రాజ్యాలలో నాసర్ ప్రత్యక్షంగా అడుగుపెట్టక పోయినప్పటికీ, ఆయన సిద్ధాంతాల ప్రభావం ఆ ప్రాంతాలలో బాగా పడిందని వారు అన్నారు.

ఇరాక్‌ను సూరీ-ఇన్ పౌద్ పరిపాలిస్తున్న రోజులలో కూడా నాసర్ సిద్ధాంతాలు బహుళ వ్యాప్తి లో ఉన్నవని కూడా వారుభావిస్తున్నారు. నూనె గనులన్నీ ఎనలేని ఆదాయం వస్తున్నప్పటికీ, ప్రజలుకటిక దారిద్ర్యంతో బాధపడుతున్న ఇరాక్ లాంటిదేశాలలో నాసర్ సోషలిస్టు సిద్ధాంతాలకు ప్రత్యేకంగా అధికమైన ప్రాధాన్యత ఉందని విప్లవ ప్రభుత్వం అనుసరించనున్న ఈ విధానాలు ప్రభావం పొరుగునవున్న వ్యూహవిస్టు రాజ్యాలపైన తప్పక పడగలదని ఈ పరిశీలకులు అన్నారు.

ఇరాక్‌లోని ఆస్తులను విదేశాలకు తరలించకుండా కొత్తప్రభుత్వం అప్పుడే గట్టిచర్యలను తీసుకుంటున్నదని, అసేక సంస్థలను కూడా ప్రభుత్వం జాతీయం చేయగలదని వీరు జోస్యం చెబుతున్నారు.

అధికధరలకు దళారి వ్యాపారమే కారణం

మంత్రి శ్రీ గురుమూర్తి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10

కొన్ని అత్యవసర వస్తువుల విషయంలో, అమ్మకందారు, కొనుగోలుదారులకు మధ్య, 40 మందికి పైగా దళారి వ్యాపారులు, వ్యవహరిస్తున్నారని, అందువల్లనే ఆయా వస్తువుల ధరలు అధికంగా పెరుగుతున్నవని, కార్మిక రవాణా, కార్మికశాఖల మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి అన్నారు.

నికింద రాబాదులో ప్రభుత్వోద్యోగుల వినిమయ దారుల స్టోర్సుకు ఆయన గత శుక్రవారం వాడు ప్రారంభోత్సవంచేస్తూ, దళారి వ్యాపారాన్ని అరికట్టడం, అనేదే ఈ వినిమయ దాన్ల స్టోర్సులు ప్రధాన లక్ష్యం అని అన్నారు.

ఈ ఉత్సవానికి శాసన సభ్యుడు శ్రీ రామవాచారి అధ్యక్షత వహించారు.

శ్రీ హనుమన్ రావ్ అంజాత్‌గీ సభికులకు స్వాగతం చెప్పారు.

14 కారెట్లు బంగారు నగలకంటే రాగినగలు మేలు

భారతమహిళలకు రాజాజీ విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 10

ఫౌంటెన్ పెన్ కాలీలు చేయడానికి మాత్రమే పనికివచ్చే 14 కారెట్ల వన్నెగల బంగారంతో చేసిన ఆభరణాలను ధరించవద్దని శ్రీ సి. రాజగోపాలాచారి నేడు భారత మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఆయన ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ స్త్రీలు 14కారెట్ల బంగారం కంటే కలిపిన ఆభరణాలను ధరించడం కంటే కలిపిన రాగి, ఇత్తడితో చేసిన ఆభరణాలు ధరించడం మేలని అన్నారు.

స్వశక్తిపై ఆధార పడాలి

సిలోన్ ప్రజలకు ప్రధాని సిరిమావో ఉద్బోధ

కొలంబో, ఫిబ్రవరి 10 (పి. టి. ఐ.)

ఆర్థికంగా కష్టదశను ఎదుర్కొంటున్న సమయంలో అమెరికా తన సహాయాన్ని నిలిపి వేయడానికి సిద్ధమయింపు లోపడంవల్ల కలిగే పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవడమే సింహళ ప్రభుత్వపై ఖరిగా తెలిస్తున్నది.

దేశ ప్రతిష్ఠనీ, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు సర్వవిధాల త్యాగాలు చేయడానికి సంసిద్ధులు కావాలని ప్రజలను ప్రధానమంత్రి సిరిమావో ఉద్బోధించారు.

నిన్న జరిగిన ఒక సమావేశంలో శ్రీమతి బండారునాయకే ప్రసంగిస్తూ జాతీయగానూ, అంతర్జాతీయంగానూ సంభవించే ప్రతిబంధకాలను ఎదుర్కొని మన భావిని ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు.

కాను సవిధంగా పనిచేయాలో నిర్ణయించుకొనే హక్కు తన భావిని నిర్ణయించుకొనే స్వాతంత్ర్యం మన దేశపు ఉనికాదాలనిహూడా ఆమె అన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ పి. బి. జి. కాలు పిల్లా ఒకఇంటర్వ్యూలో మాటలాడుతూ "మన మిత్రదేశాలు" సింహళ ప్రభుత్వానికి సహాయం అందజేస్తాయి అనే ఆశాభావాన్ని వెల్లడించారు ఏది ఏమైనప్పటికీ ప్రజలు కొన్ని విధాలైన త్యాగాలు చేయడానికి సంసిద్ధులుగా ఉండాలనికూడా ఆయన అన్నారు.

తన ఆర్థిక సహాయాన్ని నిలిపి వేస్తూ అమెరికా గైకొన్న చర్యను అన్ని రాజ్యాలు ఖండిస్తాయనే సింహళ ఆర్థిక మంత్రి అన్నారు.

"సరిహద్దు వివాదం సాకు మాత్రమే"

చైనా దాడి కారణాలపై రక్షణ మంత్రి ప్రకటన

బొంబాయి ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

దురాక్రమణ పూరిత విధానాన్ని చైనా ప్రభుత్వం అనుసరిస్తున్నంత కాలమూ, ఇండియా మెలకువతోనే వర్తించాలని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఇక్కడ అన్నారు.

చైనా దురాక్రమణకు సరిహద్దు వివాదం సూత్రమే అని అనరాదని ఆయన అన్నారు.

భారతదేశంపై దాడి జరపడానికి సరిహద్దు వివాదం ఒక సాకు మాత్రమే ననీ ఆయన అన్నారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

చైనాను విశ్వసించడమే పొరపాటని ఆయన అన్నారు.

ఈ విధంగా వచ్చి దురాక్రమణకు చైనా ఒడిగడుతుందని ఎవరూ అనుకోలేదు. నిరంతరం మెలకువతో వర్తించడం అవసరమని భారత ప్రభుత్వం నేడు గుర్తించింది. రక్షణ పన్నాహాలు జరుగుతున్నాయి. దాడి జరపడానికి చైనా తలపెడే పక్షంలో, పోరాట ఫలితం ఎలా ఉన్నప్పటికీ, భారతదేశం సమర్థవంతంగా ప్రతిఘటించగలదు. అని ఆయన అన్నారు.

అయితే చైనాపై భారతదేశం తనకు తానే దాడి జరపదని ఆయనఅన్నారు చైనాతో ద్విరళ సంఘర్షణ ఒకటి యుద్ధనీతి లోనూ రెండవది రాజనీతిలోనూ అని ఆయన అన్నారు.

ప్రపంచంలో కెల్లా ఇండియాలో అధిక థోరియం నిల్వలు

జెనీవా, ఫిబ్రవరి 9 (రాయిటర్)

ప్రపంచంలో కెల్లా ఇండియాలో ఎక్కువ థోరియమ్ నిల్వలు ఉన్నాయి మొత్తం ప్రపంచ దేశాలలో ఉన్న థోరియం నిల్వలలో సరిసమానంగా ఒక్క ఇండియాలోనే ఉన్నాయి. ఈ విషయాన్ని భారతీయ సభ్యుడు శ్రీ యమ్. యస్. రంగదేవ్ ఇక్కడ జరుగుతున్న ఐక్యరాజ్య సమితి వైజ్ఞానిక, సాంకేతిక మహా సభలో చెప్పారు.

అంకాలేశ్వర్ నూనెగనులలో క్రూడాయిల్ ఉత్పత్తి

అధికం చేయడానికి ఏర్పాట్లు

బరోడా, ఫిబ్రవరి 10

అంకాలేశ్వర్ నూనెగనులలో అధికోత్పత్తిని సాధించడానికి నూనె సహజవాయుకమిషన్ ఏర్పాటు చేసింది

ఈ ఏర్పాటువల్ల ప్రతిపటా క్రూడాయిల్ ఉత్పత్తి 0.657 మిలియన్ టన్నులకు పెరుగుతుంది.

అత్యవసర పరిస్థితిలో శాసన సభల నూతన బాధ్యతలు

సర్దార్ హుకుమ్ సింగ్ ఉద్బోధ

చండీగడ్, ఫిబ్రవరి 10 (పి టి ఐ)

జాతీయ అత్యవసరపరిస్థితి దృష్ట్యా దేశంలోని శాసనసభలపై నూతన బాధ్యతలు, ప్రత్యేక విధులు ఏర్పడాయనీ, ఎప్పటి అవసరాలకుతగినవిధంగా శాసనసభలు వ్యవహరించడం అవసరమనీ లోక్‌సభ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్ నేడు చెప్పారు.

నేడు ఉదయం ఇక్కడ ప్రారంభమైన శాసన సభాధ్యక్షుల సమావేశానికి అధ్యక్షత వహించిన సర్దార్ హుకుంసింగ్. రాజకీయ స్వాతంత్ర్యం ఇతర అన్ని స్వాతంత్ర్యాలకు ఆధార భూతమైనదనీ, అట్టి రాజకీయ స్వాతంత్ర్యానికి ముప్పుఏర్పడినప్పుడు తీవ్ర పరిస్థితి ఉత్పన్న మౌతుందని వివరించారు. ఆ సమయంలో ప్రజలమధ్య విభేదాలకు దారితీసే చర్యలకు పాలన ఉండరాదని ఆయన వక్కాణించారు.

"అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించడమే శాసనసభ్యుల కర్తవ్యం. దేశప్రయోజనాలకు, ప్రజల ధైర్య స్థైర్యాలకు భంగంకలిగే విధంగా శాసన సభలోకాని వెలుపలకాని మాట్లాడడం లేదా పనిచేయకుండా నిరాగ్రహం ప్రదర్శించడం వారి విధి" అని లోక్‌సభ స్పీకర్ ఉద్బోధించారు.

సాధ్యమైనంత వరకు సహకార ధోరణి ప్రదర్శించి శాసన సభ చర్చలలో పరిస్థితి తీవ్రతను ప్రతిబింబించ చేయాలని ఆయన సలహాయిచ్చారు.

ప్రజాస్వామ్యానికి దేవాలయాలు

శాసన సభలను ప్రజాస్వామ్యానికి దేవాలయాలుగా సర్దార్ హుకుమ్‌సింగ్ అభివర్ణించారు.

ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు స్వేచ్ఛగా చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వ విధానాల గురించి నిర్ణయిస్తారు. దేశభద్రతకు ప్రమాదం ఏర్పడిన సమయంలో ప్రజలలో అపూర్వమైన సమైక్యతా భావం వెల్లివిరిసింది. ఈవిధమైనసమైక్యతఇదివరకు ఎన్నడూ ఏర్పడలేదు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఈ సమైక్యతను మన్నికపరచడం శాసన సభల కర్తవ్యం అని సర్దార్ హుకుమ్‌సింగ్ వివరించారు.

శాసనసభ్యుల కర్తవ్యం

పార్లమెంటు, రాష్ట్రశాసన సభల విధానాలు, అవి ఆమోదించిన నిర్ణయాలను ప్రజలకు వివరించి, పరిస్థితులకు తగిన సహకారాన్ని పాలనభూతిని పేరకించడం శాసన సభ్యుల కర్తవ్యమని ఆయన చెప్పారు.

సర్దార్ హుకుమ్ సింగ్ గత జనరల్ ఎన్నికలను ప్రస్తావించి, ప్రజలు మళ్లీ మళ్లీ పోలింగ్ లో పాల్గొన్నారని, ప్రజాస్వామ్య సిద్ధాంతాల పట్ల వారి విశ్వాసానికి తిరిగి అది నిదర్శనమని అన్నారు.

నేడు, చైనా దురాక్రమణవల్ల మన ప్రజా స్వామ్య వ్యవస్థకు ప్రమాదం ఏర్పడింది. ఈ విధమైన అనుభవం మనకు కొత్తది. అయితే మనం ఈసవాలును ఎంత వరకు ఎదుర్కొన గలమనే విషయంపై చాలా వరకు ఆధారపడి ఉంటుందని లోక్ సభ స్పీకర్ చెప్పారు.

సెంట్రల్ కోపరేటివ్ వినియోగదార్ల స్టోర్స్

ఈనెలాఖరునుండి పనిప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

కేంద్రసహకార వినియోగ దారుల స్టోర్సు హైదరాబాదు నగరంలో ప్రజల సౌకర్యార్థం ఈ నెలాఖరులోగా పని చేయటం ప్రారంభిస్తుంది. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

హిమాయత్ నగర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ భవనానికి ఎదురుగా ఈ సొసైటి సెంట్రల్ స్టోర్సు తెరవబడింది హైదరాబాదు, సికింద్రాబాదు ఉభయ నగరాలలో దాదాపు 20 బ్రాంచీలు నెల కొల్పుతారు.

కో-ఆపరేటివ్ ల డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ పి సుబ్రమణ్య అయ్యర్ ఈ పనియోగదారుల స్టోర్సుకు ఎగ్జిక్యూటివ్ అధికారిగా నియమించబడారు. ఈ స్టోర్స్‌లో ప్రజలు వాటా దారులుగా చేరవచ్చు. ప్రతి వాటావిలువ పది రూపాయలు. ప్రతివ్యక్తి 100 వాటాలవరకూ కొనవచ్చు. ఈరోజే దాదాపు 2,500 వాటాదార్లుచేర్చుకోబడ్డారు. వసూలైన వాటా మొత్తం దాదాపు 40 వేల రూపాయలు. సభ్యులు కాదలచుకున్న వారు వైస్ చైర్మన్ ఆఫ్ ఇండియా ఆఫీసర్‌ను సంప్రదించవచ్చు.

అన్ని రకాల ఆహార ధాన్యాలు నూనె, నెయ్యి, పప్పుదినుసులు ఇతర సరుకులు పప్పు తలనూనె, టూత్ పేస్ట్ వస్త్రాలు మున్నగు వాటిని ఈ స్టోర్సు సరఫరా చేస్తుంది. మందులు కొంత కాలం అయ్యాక అభ్యమవుతాయి. ఇతర సరుకులు మాత్రం ఈ స్టోర్సు తెరువగానే అభ్యమవుతాయి. సరసమైన ధరకు ప్రజలకు సరుకులు అభ్యం చేసే దృష్ట్యా. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది.

ఉత్పత్తి కేంద్రాలలో పెద్ద మొత్తంలో ఆహార ధాన్యాలను ఈపథకం క్రింద కొనుగోలు చేసి, నిల్వ వుంచుతారు. కొనుగోలు సందర్భంలో తమకయ్యే ఖర్చులను కలుపుకొని వాటికి ధరలు నిర్ణయిస్తారు. అట్లా చేసినప్పటికీ ఇవి ప్రస్తుతం మార్కెట్ లోవున్న ధరలకన్న తక్కువగానే వుంటాయి మేలు రకం ఆహార ధాన్యాలనే సరఫరాచేయడానికి ఈ స్టోర్స్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది, సరసమైన ధరకు మేలురకమైన సరుకులు ప్రజలకు అభ్యం అయ్యేట్టు చూడటమే ఈ స్టోర్సు లక్ష్యం.

ఇరాక్ విప్లవ ప్రభుత్వానికి టిటో పరిగణన

కైరో, ఫిబ్రవరి 10

యుగోస్లావియా నేడు ఇరాక్ విప్లవ ప్రభుత్వాన్ని గుర్తిస్తూ ఒక ప్రకటన చేసింది.

"ఆత్మ గౌరవానికే భంగకరం"

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడంపై స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ విమర్శ

బొంబాయి ఫిబ్రవరి 10 (పి.టి.ఐ.)

కొలంబో ప్రతిపాదనలను భారత ప్రభుత్వం యథాతథంగా ఆమోదించడం పట్ల స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ నేడు విచారం వ్యక్తంచేసింది.

కొలంబో ప్రతిపాదనలను ఈవిధంగా ఆమోదించడం దేశ శ్రేయస్సు కూ, ఆత్మగౌరవానికి భంగకరమైనదనీ, గత నవంబర్ 14న తేదీన పార్లమెంటు ఏకగ్రీవంగా వ్యక్తపరిచిన కృతనిశ్చయానికి విరుద్ధమైనదని స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ విమర్శించింది.

భారతదేశ ప్రాదేశిక సమగ్రతను చైనా ఉల్లంఘించిన కారణంగా దేశంఅంతర్గత పరిస్థితికీ, భారత, చైనా సైనిక బలగంమధ్య వ్యత్యాసాన్ని తగ్గించడానికీ అనువైన విధంగా విధానాలను రూపొందించుకొనే నిమిత్తం వాటిని పరిశీలించాలని 1960 మార్చికి పూర్వమే తమపార్టీ కోరినదని జనరల్ కౌన్సిల్ తన తీర్మానంలో పేర్కొన్నది. ఉపఖండరక్షణలో తోడ్పాటుకై పాకిస్తాన్‌తో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలనిపార్టీ గట్టిగా కోరినదని ఈ తీర్మానంలో జనరల్ కౌన్సిల్ పేర్కొన్నది.

"మరదృష్టిపథాన్తూ ఈ సూచనలను పాటించడం అనుసరించలేదు. దేశం ఈనాడు విషమ పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది" అని కౌన్సిల్ తన తీర్మానంలో పేర్కొన్నది.

కమ్యూనిస్టు దురాక్రమణనుంచి ఉపఖండాన్ని రక్షించుకొనే నిమిత్తం తనకుతోచిన మరతులపై పాకిస్తాన్‌తో స్నేహ సామరస్యాలను సాధించడానికి ప్రధానికి స్వేచ్ఛ ఉండాలని స్వతంత్ర పార్టీ అభిప్రాయమని కౌన్సిల్ తన తీర్మానంలో పేర్కొన్నది.

అమెరికా అణ్యస్త్ర పరీక్షల పునః పారంభం

జెనీవా చర్చలకు అంతరాయం కల్పించగలవని సోవియట్ మంత్రి విమర్శ

జెనీవా, ఫిబ్రవరి 10

అణ్వస్త్ర పరీక్షలను పునఃప్రారంభించడానికి అమెరికా నిర్ణయించడంవల్ల అణ్వస్త్ర పరీక్షల నిషేధపుఒప్పందంపై వారంలో ప్రారంభం కానున్న చర్చలకు అంతరాయం ఏర్పడిందని సోవియట్ ఉప విదేశాంగమంత్రి వాసిలి కుజ్నెట్‌సోవ్ నేడు ఇక్కడ అన్నారు.

వాదియాద్, ఫిబ్రవరి 10

ఇండియా ఎల్లప్పుడూ తటస్థ విధానాన్ని అనుసరించగలదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జి దేశాయ్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

గెల్ఘురియా రైల్వే స్టేషన్ సిబ్బందిపై ప్రయాణీకుల ఆగ్రహం

కలకత్తా ఫిబ్రవరి 10 (యు. ఎన్. ఐ

ఇక్కడికి 8 మైళ్ళ దూరంలోగల గెల్ ఘురియా రైల్వేస్టేషన్ పాట్ ఫాం పై ఉన్న ప్యాకేజీలను ఉద్రిక్తులైన ప్రయాణీకులు నేటి రాత్రి నిప్పు నాటించారు. రైల్వే సిబ్బందిపై చేయ జేసుకొన్నారు. తలిపలితంగా ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.

కదలు దాన్న మరో లైనును అందుకోవడానికై నట్టాలుబిటి వెళుతుండగా స్టేషన్‌కు వస్తున్న మరో రెండు క్రింద పడి ముగ్గురు ప్రయాణికులు మరణించారని, అందువల్ల ప్రయాణికులుకోపోద్రిక్తులైనారని పోలీసు వర్గాల వారు అన్నారు

915 మంది భారత యుద్ధ ఖైదీల జాబితా

పెకింగ్, ఫిబ్రవరి 10 (రాయిటర్)

భారత యుద్ధ ఖైదీలలో 915 మంది జాబితాలను ఇండియన్ రెడ్ క్రాస్‌కు చైనా రెడ్ క్రాస్ నేడు పంపినట్టు నవచైనా వార్త సంస్థ ప్రకటించింది.

పీల్డుగ్రేడ్ ఆఫీసర్లు ఇద్దరిపేర్లు కంపెనీ గ్రేడ్ ఆఫీసర్ల ఇద్దరి పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

తీవ్రంగా గాయపడి కాక అస్వస్థతగా ఉండి మరణించిన 10 మంది జాబితాను కూడా సూచిస్తున్నట్టు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

915 మంది ఖైదీల చిరునామాలు, పది మంది మరణించడానికి కారణాలు మరణించిన తేదీలను కూడా ఈ జాబితాలలో చేర్చారు.

తటస్థ విధానాన్ని విడనాడడం అసంభవం

శ్రీ మొరార్జి ఉద్ఘాటన

పరిపాలకులు ఎవరైనప్పటికీ తటస్థ విధానాన్ని విడనాడడం అసంభవమని కూడా ఆయన అన్నారు.

వర్గాల వల్లఖాయ్ యూనివర్సిటిలో గాంధేయ తత్వంపై ఉపన్యసిస్తూ శ్రీ మొరార్జి దేశాయ్ పై విధంగా అన్నారు.

సికింద్రాబాదులో కల్చరల్ అసోసియేషన్ సంగీత కార్యక్రమం

సికిందరాబాద్, ఫిబ్రవరి 10

సికిందరాబాదు భారతకల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కడి బట్టల వర్తకుల సంఘ భవనంలో వివేకానంద స్వామి శతవార్షిక సాంస్కృతిక సంగీత కార్యక్రమం విన్న రాత్రి జరిగింది.

వెస్ట్ మల్టీ పర్పస్ హైస్కూలు ప్రిన్సిపాల్ కె. ఎ. జోనాథన్ సభకు అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రఘునాథ్ రావు తిమ్మరాజు స్వాగతం చెప్పారు.

తర్వాత శ్రీయం. ఎస్ కోటీశ్వరన్ మాటలాడుతూస్వామి వివేకానంద సంగీతజ్ఞులనీ ఆయన ఉపన్యసిస్తూంటే ఎంతో మధురంగా శ్రావ్యంగా ఉండేదని అందువల్ల అసోసియేషన్ వారు స్వామి శతవార్షికోత్సవం సందర్భంగా ఈసంగీత కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సమంజసంగా ఉందనీ అన్నారు.

సభాధ్యక్షులు జోనాథన్ మాటలాడుతూ భారతదేశంపై దురాక్రమణ జరిగిన ప్రస్తుత విపత్కర పరిస్థితులలో స్వామి వివేకానంద బోధలు ఉపదేశాలు చాలా ఉపయోగకరమైనవనీ, వాటి నుండి మనం ప్రయోజనం పొందవలసిన అవసరం ఎంతైనా ఉందనీచెప్పారు.

తర్వాత సంగీత కార్యక్రమం వినోద కార్యక్రమం జరిగాయి

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఎగ్జిబిషన్ రాఫెల్ బహుమతి ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో హైదరాబాద్ పౌరుల సంక్షేమ ఉప సంఘం నేడు నిర్వహించిన రాఫెల్‌లో ఈ క్రింది వారు ఆయా బహుమతులను గెలుపొందారు.

అల్వీన్ వాషింగ్ మిషన్ (1-షణ్ముగం) [8968];

అల్వీన్ రైటింగ్ టేబుల్ కుర్చీ (2-టి. మిద్దుకు) [885];

అల్వీన్ స్టీల్ రాక్ (3- సుల్తానా) [1090];

టేబుల్ ల్యాంప్ (4- డి ఎల్ స్వోటల్) [61 2];

కేసీ ఎలక్ట్రిక్ హాట్ ప్లేట్ (వి. కె మొయినుద్దీన్) [885];

థెర్మాస్ ఫ్లాస్క్ (6- శారీరాం) [5209]

లేడీస్ హాండ్ బ్యాగ్ (7- దయానంద్) [4744]

డస్ట్ లాంప్లీ (8- ఎస్. హారివాత్) [2749]

రెమినేడు గ్లాస్ సెట్ (9- ఆగమ్మ) [797]

పైలెట్ పెన్ (10- లెఫ్టి చ్. హెచ్. ఎస్. బిడి)

వేలాది విద్యార్థులకు లాభదాయకమైన స్కాలర్‌షిప్పుల నూతన పథకం

కేంద్ర విద్యాశాఖ రూపొందించినట్టు ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 (పి టి ఐ)

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ విద్యార్థులకు ఋణ సహాయం చేసే స్కాలర్‌షిప్‌ల పథకం ఒకటి కొత్తగా రూపొందించింది. వచ్చే మూడేళ్ళలో ఈ పథకం క్రింద దాదాపు 70 వేలమంది విద్యార్థులకు ఉన్నత విద్యా సౌకర్యం లభిస్తుంది.

తమ విద్యను పూరి చేసుకోవటానికి ప్రతిభావంతులైన వారికి డబ్బు అవసరమున్న విద్యార్థులకు ఈ పథకం క్రింద ఆర్థికసహాయం లభిస్తుంది ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించేందుకు విద్యార్థులకు ఇది ప్రోత్సాహం ఇస్తుంది. ఈ పథకాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం 1968-69, నుండి ఈ పథకాన్ని అమలు పరుస్తారు.

మూడవ ప్రణాళిక ఆఖరు కాలంలో దాదాపు 9 కోట్ల రూపాయలు వ్యయమవుతుందని అంచనా.

1968-69 సంవత్సరంలో దాదాపు 18 వేలస్కాలర్‌షిప్పులుఇస్తారు ఈపథకానికి సంబంధించిన నియమాలు నిబంధనలు విద్యా మంత్రిత్వశాఖ రూపొందిస్తున్నది. ఈ సంవత్సరం మార్చి నెలలో ప్రకటించ గలరని భావిస్తున్నారు.

ఈ పథకం క్రింద, విద్యార్థి తల్లిదండ్రుల నెలవారీ ఆదాయం 500 రూపాయిలు మించని పక్షంలో అతను ఋణం తీసుకోటానికి అర్హుడు విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ స్కాలర్‌షిప్పుల పథకంక్రింద లభించిన స్కాలర్‌షిప్ తప్ప ఇతర విధాలైన స్కాలర్‌షిప్పులు ఏవైన విద్యార్థి ఈ వరకే పొందిపున్నటికీ ఈ ఋణ స్వీకరణ అర్హతకు అవరోధం కలుగదు. అయితే ఋణ మొత్తాన్ని నిర్ణయించే టప్పుడు స్కాలర్‌షిప్ డబ్బును దృష్టిలో ఉంచుకుంటారు.

చదివే విద్యను బట్టి, సగటు 720 రూ. ల నుండి 1500 రూపాయలవరకు గరిష్ట ఋణం లభిస్తుంది. ఇంజనీరింగ్ సాంకేతిక, వృత్తి సంబంధమైన కోర్సులు చదివే విద్యార్థులకు ఈ గరిష్ట పరిమితిని 250 రూపాయల వరకు పెంచుతారు

ఋణం తీసుకొన్న విద్యార్థికి ఉద్యోగం లభించిన సంవత్సరం తర్వాత అట్టి ఋణాన్ని నెలలవారీగా తిరిగి చెల్లించవలసి వుంటుంది.

50లక్షలనిధి సేకరణకు బొంబాయి ఫిలిం పరిశ్రమ సంకల్పం

శ్రీ రైరాజ్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10

జాతీయ రక్షణనిధికి 50 లక్షల రూపాయలను విరాళంగా సేకరించాలని బొంబాయి ఫిలిం పరిశ్రమ సంకల్పించిందని, ఫిలిం పరిశ్రమ జాతీయ రక్షణ కమిటీ సభ్యుడు శ్రీ రైరాజ్ నేడు ఇక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు.

ఇంతవరకు 10 లక్షల రూపాయలు ప్రోగైనవని కొద్ది మాసాలలోగానే అనుకున్న లక్ష్యం మేరకు 50 లక్షలు ప్రోగు కాగలవని ఆశిస్తున్నామని అన్నారు

ఈ నెల 17వ తేదీన జరుగనున్న సినిమా కార్మికుల చివోదకార్యక్రమ ఉత్సవ సందర్భంలో ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకై, శ్రీ రైరాజ్, ప్రముఖ సౌండు రికార్డిస్టు శ్రీ మినూకాత్రిక్ నేటి ఉదయం నగరానికి వచ్చారు.

సినిమాకారుల ఉత్సవ నిర్వహణ కమిటీ కన్వీనర్ శ్రీమతి స్నేహలతా భూపాల్. సమాచార శాఖ డైరక్టరు శ్రీ నరేంద్రలూథర్, కూడా ఈ పత్రిక విలేకరుల సమావేశానికి హాజరైనారు.

ఫిలిం పరిశ్రమకు అవసరమైన ధనాన్ని సేకరించేందుకై, ఆయా దప్పుడూ ఉత్సవాలను ఏర్పాటు చేస్తూనే, కొన్నేళ్ళ క్రితమే, ఒక ఫిల్మ్ ఉత్సవ కమిటీని ఏర్పాటుచేసారని, శ్రీ రైరాజ్ అన్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడ్డట్టు ప్రకటించిన వెంటనే, రక్షణనిధి సేకరణకు, వివిధ కేంద్రాలలో ఉత్సవాలను ఏర్పాటు చేసే నిమిత్తం,ఉత్సవ కమిటీ వెస్టర్న్ ఇండియా ఫిలిం ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఒక రక్షణ కమిటీనిఏర్పాటు చేసిందని ఆయన అన్నారు.

ఇంత వరకు ఒక సంగీత కార్యక్రమాన్ని, సినిమా కారుల క్రికెట్ పోటీని ఢిల్లీలో ఈ కమిటి నిర్వహించిందని రెండవ ప్రదర్శనాన్ని నగరంలో యిప్పుడు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. సినీకళాకారులు స్వయంగా 4 లక్షల రూపాయలకు పైగా రక్షణనిధి విరాళాలను సమర్పించారని,కొంతమంది ప్రముఖ నటీనటులు, తలా 50 వేల రూపాయలను విరాళంగా యిచ్చారని ఫిలిం పరిశ్రమ యావత్తు రక్షణ ప్రయత్నాల సాధనకు కృషి సలుపుతున్నదని ఆయన అన్నారు

అత్యవసర పరిస్థితిని గురించి ప్రజలకు వివరించడం రక్షణనిధికి విరాళాలను సేకరించడం అనే ఈ రెండు సమస్యలను ఈ ఉత్సవాలద్వారా నిర్వహిస్తున్నామని ప్రముఖులు దిలీప్ కుమార్, రాజ్ కపూర్ లవంటి ప్రముఖ నటులు, యద్దనపాలాలను గురించి ప్రసంగం చేసారని శ్రీ రైరాజ్ అన్నారు.

శ్రీమతి స్నేహలతా భూపాల్ సహాయ సహకారాలవల్లనే నగరంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి వీలయిందని, ఆమెకు అభినందనలు తెలుపుతూ ఈ ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగాను, విజయవంతంగాను ముగిసేట్టుగా హైదరాబాదు నగర వాసులు తమ సహాయ సహకారాలను అందించి తోడ్పడగలరని తాము విశ్వసిస్తున్నామని అన్నారు.

పెన్షనుకు సంబంధించిన ఫొటోస్టాండియోల వారు రు 10 లకు ఎంటీ టోకెన్సు కొనే వక్తులు, ఉత్సవం రోజున ఫొటోలు తీసుకోడానికి వారికి అనుమతి కిస్తామని శ్రీమతి స్నేహలతా భూపాల్ ప్రకటించారు

అనంతరం శ్రీయుతులు రైరాజ్ కార్తీక్‌లు శ్రీమతి భూపాల్ వెంట ఫతేమైదాన్ సందర్శించి అక్కడ ఉత్సవ సందర్భంలో 20 వేల మంది పోలీసులకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.

హైదరాబాదు, ఫిబ్రవరి 10

బేగంబజార్‌లోని పత్రాస్ వాడిలో నివసిస్తున్న గేబ్రియల్ నేటి ఉదయం ఉస్మానియా ఆస్పత్రిలో మరణించారు. ఏదో నా విషపదార్థాన్ని తీసుకొనిఉండవచ్చుననే అనుమానంపై ఇతనిని ఆస్పత్రిలో చేర్చారు.

కొలంబో ప్రతిపాదనలమార్పులపై చైనాతో చర్చల ప్రసక్తి లేనేలేదు

కేంద్ర హోమ్ మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి విస్పష్ట ప్రకటన

షిల్లాంగ్, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

కొలంబో మహాసభ ప్రతిపాదనలను మార్చడానికిగానీ లేక సవరించడానికిగానీ చైనాతో ఇండియా చర్చలు జరపాలనే సూచనలను కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు పూర్తిగా త్రోసి పుచ్చారు.

తూర్పు ప్రాంత మండలి ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా త్రోసిపుచ్చారు.

"మార్పులు కానీ సవరణలు కానీ చేయడానికై చైనాతో ఇండియా చర్చలు జరపాలని సూచించడం కేవలం పొరపాటు. కొలంబో ప్రతిపాదనలను ఇండియా అంగీకరించింది. మనకు సంబంధించినంతవరకూ మన పని

అగ్రికల్చరల్ యూనివర్సిటీ స్థాపనను విరమించే ప్రసక్తిలేదు

శ్రీపాటిల్ హామీ ఇచ్చినట్లు మంత్రి చెన్నారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాదు ఫిబ్రవరి 10

రాజేంద్రనగర్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనను విరమించే ప్రసక్తిలేదని రాష్ట్రప్రణాళిక మంత్రి జాన్ బ్రదర్ యం. చెన్నారెడ్డి నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇటీవల నగరాన్ని సందర్శించిన కేంద్ర ఆహార వ్యవసాయశాఖల మంత్రి రాష్ట్రప్రణాళిక వ్యవసాయశాఖల మంత్రులకు హామీ యిచ్చారని ఆయన అన్నారు.

రాజేంద్రనగర్ వద్ద కళాశాల దినోత్సవ సందర్భంలో, ఉస్మానియా యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించిన బిల్లు సెలక్టు కమిటీ పరిశీలనలోఉందని, అత్యంత ముఖ్యమైన అంశాలనుమాత్రమే చర్చించనున్నందున దానివిషయమై వచ్చే బడ్జెట్ సమావేశంలో చర్చించలేకపోవడంలేదని జూన్ మాసంలో జరిగే అసెంబ్లీ సమావేశంలో చర్చకు దీనిని ప్రవేశపెట్టగలమని అన్నారు.

ప్రతిసంవత్సరం వ్యవసాయ కళాశాలలో 825 మంది విద్యార్థులను తీర్చుకుంటున్నారని, వారిలో 250 మంది ఉత్తీర్ణులవుతున్నారని అన్నారు

ఒకటి రెండేళ్ళలో వీరందరికి, ఉద్యోగావకాశాలను ప్రభుత్వం కల్పించగలదనీ దాని తరువాతకూడా వ్యవసాయ కళాశాల పట్టభద్రులకు వ్యవసాయ పరిశ్రమలలో, కోఆపరేటివ్ సర్వీసులలో పలువిధాల అవకాశం ఉండగలదని అన్నారు.

ప్రభుత్వం ఇటీవల 500మంది వైద్యులను రిక్రూట్ చేసిందని, అయినప్పటికీ యింకా 900 మంది వైద్యులు అవసరమని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ రిక్రూట్ మెంటు త్వరలోనే జరుగుతుందని, రాష్ట్రంలో వైద్యులకొరత యింకా ఉన్నదని ఆయన అన్నారు.

ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్. ఎ. రజ్వీ మంత్రికి స్వాగతమిస్తూ వ్యవసాయంలో పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణకుఅయ్యే ఖర్చును భరించడానికి భారత వ్యవసాయ పరిశోధన సంఘం అంగీకరించిందని అన్నారు.

కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ మీర్ ఆఫర్ అలీఖాన్ విద్యార్థుల తరఫున మంత్రికి స్వాగతం చెబుతూ రక్షణనిధికి కాలేజీతరఫున మూడువేల రూపాయలను వేశారింది.

విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ వినయరావు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితిదృష్ట్యా తమ సంఘం పాడుపరితనాన్ని అవలంబించిందని అన్నారు.

విద్యారంగంలో ఆటల పోటీలలోను గెలుపొందినవారికి మంత్రి శ్రీ చెన్నారెడి బహుమతులను పంచిపెట్టారు

పురుషుల ఎథ్లెటిక్ పోటీలలోప్రథమ సంవత్సరం విద్యార్థి శ్రీ మోహన్ రెడ్డికి స్త్రీల ఎథ్లెటిక్ పోటీలో రెండవ సంవత్సరం విద్యార్థిని కుమారి నఫీజ్‌కు ఛాంపియన్ షిప్ బహుమతులు లభించాయి.

దేశం విడిచిపోవలసిందిగా అమెరికన్ విలేకరికి పాకిస్తాన్ ఆదేశం

కరాచి, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

న్యూఢిల్లీలోనిఅమెరికన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ కార్యాలయం ప్రధానాధికారి వెల్లెస్ హాంకెన్‌ను పాకిస్తాన్ వదలిపోవలసిందని పాక్ ప్రభుత్వం నోటిమాటగా ఆదేశించినట్లు తెలుస్తున్నది.

కరాచీ విమానాశ్రయం సందర్భంగా వార్తల సేకరణ, పాక్ నాయకులతో ఇంటర్వ్యూ జరిపే నిమిత్తం శ్రీ హాంకెన్ యిక్కడికి వచ్చారు. ఆయన ఇటీవల ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో జరిపినఇంటర్వ్యూకు సంబంధించిన కొన్ని భాగాలను ప్రకటించకుండ కూడా జరిగింది.

పాక్ ప్రెసిడెంటు, విదేశాంగ మంత్రి పట్ల "అమర్యాదకరంగా" ప్రవర్తించినందుకు శ్రీ హాంకెన్‌ను బహిష్కరించినట్టు అధికారవర్గాలవారు పేర్కొంటున్నారు.

ఇరాక్ గవర్నర్ జనరల్ అరెస్టు

లండన్, ఫిబ్రవరి 9 (రాయిటర్)

ఇరాక్ గవర్నర్ జనరల్ సేవాధి పతి మేజర్ జనరల్ అహమద్ పలేహా ఎల్ అబడీ అరెస్టు అయినట్టు బాగ్దాద్ రేడియో నేడు తెలిపింది.

ఆతని పై న్యాయ విచారణ జరపటానికై నిర్బంధంలోకి తీసుకున్నట్టు రేడియో పేర్కొన్నది.

తిరుగుబాటుదారులు కానిమ్‌కు, మరో ముగ్గురు ఉన్నతాధికారులకు మరణదండనలు అమలుజరిపినప్పటి దృశ్యాలను ఇరాక్ టెలివిజన్ నేడు ప్రసారం చేసింది.

గ్రీక్ రాజదంపతుల అజంతా గుహల సందర్శన

ఔరంగాబాదు ఫిబ్రవరి 10 (పి టి ఐ)

గ్రీక్ రాజదంపతులు వారి కుమార్తె ప్రిన్సెస్ ఇరినీ, సపరివారంగా నిన్న అజంతా గుహలలో ఉన్న ప్రాచీన భారత శిల్పాలను, చిత్రలేఖనాన్ని తిలకించి ముగ్ధులైనారు.

నిన్న ఉదయం గ్రీక్ రాజుపాల్, ఆయన పరివారం కేంద్ర నీటివనరుల స్టేటు మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ గ్రీములోని భారత రాయబారి శ్రీ జెయన్. ఘోస్లాలు వెంటరాగా, అజంతాకు 40 మైళ్ళ దూరంలో ఉన్న జాల్‌గామ్ రైలు స్టేషన్‌కు ప్రత్యేక రైలులో బొంబాయినుండి చేరుకున్నారు.

తోరణాలు, టెంటాలతో రమణీయంగా అలంకరించిన జాల్‌గామ్ రైలు స్టేషన్‌లో గ్రీక్ రాజ్ దంపతులకు పరివారానికి సహృద్భావ పూరితమైన స్వాగతాన్ని యిచ్చారు.

గ్రీక్ రాజుకు పోలీసులు సైనిక వందనాన్ని సమర్పించారు. అనంతరం రాజపరివారం 30 మోటారు కారులలో అజంతాకు బయలుదేరి వెళుతుండగా దారి కిరుప్రక్కలా నిలుబడిన ప్రజానీకంహర్షధ్వానాలతో తమనంతో పాన్ని వ్యక్త పరిచారు

అజంతాలో వారు 21 గుహలకు ఏడు గుహలను సందర్శించారు. గ్రీకు రాజు పాల్ శిల్పాన్ని, చిత్రలేఖనాన్ని గురించి అక్కడ వున్న గైడ్సును ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు మానవుని ప్రతిభాపాటవాలు శిల్పాలలో కనబడుతున్నదని భారతీయ జీవన వర్ధతులను అందంగా ఈ శిల్పాలలోను చిత్రాలలోనూ, మలచారని వీటిని సందర్శించినందుకు తమ హృదయం సంతోషంతో ఉరకలు వేసిందని, గ్రీస్ రాణి ఫ్రెడరికా అన్నారు.

ఇరాక్ విప్లవం ఆశయం సిద్ధించింది

లండన్‌లోని దౌత్య ప్రతినిధి ప్రకటన

లండన్, ఫిబ్రవరి 10 (రాయిటర్)

ఇరాక్‌లో వచ్చిన విప్లవం ఆశయాలు సిద్ధించినవని ఇక్కడ ఇరాక్ రాయబారి కార్యాలయంలో ఛార్జ్ డి ఎఫైర్స్ అహ్మద్ ఫరేకి నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఇరాక్ లో అధిక సంఖ్యాకులు నూతన ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కొత్త మంత్రి వర్గంలో పౌర అధికారులనే ఎక్కువ స్థానాలు కలవని పేర్కొంటూ త్వరలో పూర్తిగా పౌర పరిపాలన ఏర్పడగలదని తాము భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

బాగ్దాద్‌లో ఇప్పుడు ప్రశాంత పరిస్థితులు నెలకొనినట్టు అక్కడ నుండి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నదని ఆయన అన్నారు.

దేశ పరిస్థితిపై స్వతంత్రపార్టీ సమావేశం చర్చ

బొంబాయి ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

చైనా దురాక్రమణ ఫలితంగా దేశంలో ఉత్పన్నమయిన రాజకీయ పరిస్థితి, దరిమిలా జరిగిన యుద్ధవిరమణ కొలంబో ప్రతిపాదనలకు భారత ప్రభుత్వ అంగీకారంలను గురించి నిన్న ఇక్కడ సమావేశమైన స్వతంత్రపార్టీ కేంద్ర కార్యవర్గం చర్చించింది.

భారత రక్షణచట్టం క్రింద ఆగ్రాలో 9మంది కమ్యూనిస్టుల అరెస్టు

ఆగ్రా, ఫిబ్రవరి 10. (పి. టి. ఐ)

భారత రక్షణనిబంధనల క్రిందనిన్న ఆగ్రాలో తొమ్మిది మంది నిషేధిత పార్టీకి చెందిన కమ్యూనిస్టు కార్యకర్తలు: శ్రీయుతులు డాక్టరు బి. పి. శుక్లా, కమలాప్రసాద్ పరాశర్, కేశవ్ చంద్ గైతా, ముఖుల్ బేగ్, జగదీశ్ శర్మ, శైలాన్ చంద్ర. మిగిలిన ఇద్దరు ఆగ్రానగర కార్పొరేషన్ సభ్యులు - శ్రీయుతులు సుక్ సౌదులా ఖాన్. మహమ్మద్ జైద్.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal. L.M.E. Editor: Gora Sastry.

ఆకాశవాణి

మంగళవారం 12-2-1963

హైదరాబాద్-ఎ

495.4 మీ (7-40 కిలోసై)

ఉ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రస్తుతాంశం 7-20 విజయవాడవరకే 7-30 సముతిభియాలే 7-45 రఘునాథ పాణిగహి. మాధురీ కౌర్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 విజయవాడ 9-00 ప్రసార సమాప్తి.

మ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 పేరంటం (విజయవాడ నుండి కేంద్రం) 1-30 వాద్యగోష్ఠి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు బి వరకే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు బి వరకే 2-30 ప్రసార సమాప్తి

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 సముతి దళాలే భజన 6-30 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ శ్రోతలకు 7-30 ఉర్దూలో వార్తలు 7-45 రేడియో వార్తావాహిని 8-00 శ్రోతలు కోరిన పాటలు 8-30 వేణువు నిలయ విద్వాంసుడు 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 భీష్మ రేడియో సంకీర్తన శబ్ద చలన చిత్రం తెలుగు) 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

549.42 మీ (8855 కిలోసై)

ఉ 6-30 హైదరాబాదు ఎ వరకే -45 ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వరకే 9-00 ప్రసార సమాప్తి

42.03 మీ (7140 కిలోసై)

మ 11-40 హైదరాబాదు ఎ వరకే 12-10 సి ఇందిరామణి 12-30 హైదరాబాదు ఎ వరకే 2-00 వాతావరణ సూచన, సి ఇందిరామణి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా 6-00 హైదరాబాదు ఎ వరకే 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్యనందిని (విజయవాడ నుండి 8లే) 7-45 హైదరాబాదు ఎ వరకే 10-30 హైదరాబాదు ఎ వరకే 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 దేశభక్తి గేయాలు 7-30 ఎస్. రాధాకృష్ణనాయుడు: క్లారినెట్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై 9-00 ప్రసార సమాప్తి.

మ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి 8లే) 12-10 భారత దేశము చైనా భూతము 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి 8లే) 1-00 పేరంటం 1-30 గీత మంజరి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్యనందిని 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి 8లే) 8-40 పాంచజన్యం 8-30 కబ్బలత శ్రోతల ఉత్తరాలకు జవాబులు 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 రేడియో సంకీర్తన సబ్బ చిత్రము (హైదరాబాద్ నుండి 8లే) 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.



నాణ్యమైన వస్తువులను తయారు చేసినందుకు స్వస్తిక్ మిల్స్ లిమిటెడ్ సేల్స్ సూపర్వైజర్ శ్రీ యస్ కాంత్ వ్యాస్‌కు గవర్నర్ శ్రీ నగేశ్ ప్రథమ బహుమతిని అందచేస్తున్న దృశ్యం

ఏ భేదాల పరిష్కారానికి ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ: సోవియట్ పార్టీ సూచన

మాస్కో ఫిబ్రవరి 10

తమవిభేదాలు పరిష్కరించుకోడానికి ప్రపంచకమ్యూనిస్టుపార్టీలన్నిటి మహాసభ జరపడం మంచిదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నేడు సూచించింది.

ఇతర దేశాల కమ్యూనిస్టుపార్టీలు కోరిన పక్షంలో ఏ సమయంలో చైనా ఏ స్థాయిలో చైనా ఉభయపక్ష చర్చలు జరపడానికి కూడా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తన సంసిద్ధతను తెలిపింది.

పార్టీవ్యవహారాలకు సంబంధించిన ఒక వ్యాసంలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చేసినపై సూచన పేర్కొనబడింది.

మార్క్సిజం-లెనినిజం పాతిపదికపై ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యతను సాధించవలసిన ఆవశ్యకత ఈ నాడు ఎన్నడూలేనంతగా ఉన్నదని కూడా ఈవ్యాసంలో వివరించబడింది

చైనాఅధీనంలో మరి 32మంది అధికారులు

హాంకాంగ్, ఫిబ్రవరి 10 ఎ.ఎఫ్.పి.

మరో 32 మంది భారత సైనికాధికారులు ఇతర హోదా కలవారు తమ ఆధీనంలో ఉన్నట్టు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ నేడు పెకింగులోని భారత రాయబారి కార్యాలయానికి తెలియజేసింది, ఇటీవల పరిహద్దు పోరాటంలో వీరు పట్టుబడ్డారు. భారత ప్రభుత్వానికి ఇంతకుపూర్వంఅందజేసిన జాబితాలో వీరిని చేర్చలేదు. ఈ వియాన్ని పెకింగ్ రేడియో ప్రసారం చేసింది

ఈ 32 మందిలో ఇద్దరు కర్నల్‌లు ఇద్దరులెఫ్టినెంట్‌లువున్నారని రేడియో పేర్కొన్నది.

మరోపదిమంది భారత అధికారులు, సైనికులు తీవ్ర గాయాలకు గురి అయి మరణించారని రేడియో తెలిపింది. చైనా రెడ్‌క్రాస్ సొసయిటీ ఈ సమాచారాన్ని భారత రెడ్‌క్రాస్ సొసయిటికి కేబుల్ ద్వారా తెలియ జేసినట్లు రేడియో పేర్కొన్నది.

బర్మా వాణిజ్యమంత్రి ఆంగ్‌గై రాజీనామా

జనరల్ నెవిన్ అంగీకరించినట్టు అధికార ప్రకటన

రంగూన్, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ.)

బర్మా ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రి జనరల్ "ఆంగ్ గై" తమపై సైనిక నివేదిక పదవులన్నిటికి ఇచ్చిన రాజీనామాలను, విప్లవమండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్ నిన్న అంగీకరిస్తూ తమ విచారాన్ని ప్రకటించారని అధికార పూర్వకంగా నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆయన స్థానంలో కర్నల్ టిట్ మియాంగ్‌ను, వాణిజ్య అభివృద్ధి పరిశ్రమల మంత్రిగా నియమించినట్లు అధికారప్రకటనలో ఉంది.

విప్లవమండలి సభ్యుడు వాయవ్య డివిజన్ సైనికాధికారి బ్రిగేడియర్ "సన్ యు"ను బర్మా సైనిక దళాల ఉపాధ్యక్షునిగా నియమించారు.

సైన్యంలో చేరదలచే అభ్యర్థుల వయః పరిమితి తగ్గింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (యు ఎన్.ఐ.)

అత్యవసర కమిటీ సైన్యంలో చేరదల్చిన అభ్యర్థుల వయః పరిమితి 20 సంవత్సరాల నుండి 19 ఏళ్ల వరకు తగ్గిస్తూ భారత ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటన జారీ చేసింది

విప్లవ ప్రభుత్వాన్ని సౌదీ అరేబియా గుర్తించినట్లు మక్కా రేడియో ప్రకటన

అమ్మాన్, ఫిబ్రవరి 10(రాయిటర్)

ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని సౌదీ అరేబియా గుర్తించినట్లు మక్కా రేడియో నిన్న ప్రకటించింది

దీనితో ఇంతవరకూ ఈ విప్లవప్రభుత్వాన్ని గుర్తించిన దేశాల సంఖ్య 7కు పెరిగింది

హాషిమైట్ల ఐక్యఅరబ్ రిపబ్లిక్. జోర్డాన్ సిరియా అల్జీరియా కువైట్ యెమన్, సౌదీఅరేబియా ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించినట్టు మొరాక్కో రేడియోకూడా నిన్నరాత్రి ప్రకటించింది.

విప్లవ ప్రభుత్వానికి లండన్‌లోని ఇరాక్ విద్యార్థుల సమర్థన

లండన్, ఫిబ్రవరి 10

బాగ్దాద్‌లో కొత్తగా ఏర్పడ్డ విప్లవ మండలి ప్రభుత్వాన్ని, సమర్థిస్తూ లండన్‌లో ఉన్న వందలాది ఇరాకీ విద్యార్థులు, ఇక్కడి ఇరాక్ రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలను జరిపారు.

వీరిలోచాలమంది బ్రిటన్‌లోని అన్ని ప్రాంతాలనుండి రైళ్ళలో, బస్సులలో లండన్ నగరానికి చేరుకున్నారు.

ఆరుగురు వక్తృత్వంగల ఒక ప్రతినిధి వర్గం, కొత్త ప్రభుత్వాన్ని సమర్థిస్తూ ఒక సందేశాన్ని ఇరాక్ రాయబారి అహమ్మద్ అల్ ఫారిసీకి అందచేస్తూ దానిని బాగ్దాద్‌కు పంపాలని అభ్యర్థించారు.

వారు ఆ సందేశంలో, విప్లవ సంఘం సాధించిన ఘన విజయంపట్ల తమ హర్షాన్ని వ్యక్తపరస్తూ, కొత్త ప్రభుత్వం కోసం తమఆస్తులను, ప్రాణాలను సైతం, త్యాగం చేయగలమని పేర్కొన్నారు.

నియోజక వర్గాల నిర్ణాయక సంఘ సభ్యుల నామినేషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9(పి. టి. ఐ)

పార్లమెంటు నియోజకవర్గాల నిర్ణాయక సంఘ అసోసియేట్ సభ్యులుగా లోక్‌సభ సభ్యులను కొంత మందిని స్పీకరు నామినేట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిలో శ్రీ యుతులు బి. రాజగోపాలరావు జె రామేశ్వరరావు మాదల నారాయణస్వామి, పి. వేంకట సుబ్బయ్య అన్నారు.

కెనడాలో ఇద్దరు మంత్రుల రాజీనామా

అట్టావా, ఫిబ్రవరి 9 (ఎ పి.)

ప్రధాని జాన్ డీఫెన్‌బేకర్ రక్షణ విధానంతో తాము ఏకీభావించజాలమని పేర్కొంటూ వాణిజ్య మంత్రి జార్జి హాస్, కాత్కాలిక రక్షణ మంత్రి పీయర్ కాన్‌లు కెనడా కాబినెట్ నుండి రాజీనామా చేశారు.

అయూబ్‌తో ఇంటర్వ్యూ బయటపడకుండా టెలివిజన్ రీల్ ధ్వంసంచేసినట్టు ఆరోపణ

న్యూయార్క్, ఫిబ్రవరి 10

(రాయిటర్) కాశ్మీర్ సమస్యపై పాక్ పట్టు విడుపుల గురించి ఒక్క మాటమాత్రం ముందుగా బయటకు పొక్కనివ్వరాదన్న ఉద్దేశంతో గతవారం ప్రెసిడెంట్ అయూబ్ ఖానుతో తమ ప్రతినిధి జరిపిన టెలివిజన్ ఇంటర్వ్యూను పాకిస్తాన్ అధికారులు బుద్ధిపూర్వకంగా భగ్నం చేశారని అమెరికన్ నేషనల్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ నిన్న ఆరోపించింది.

కాశ్మీర్ సమస్యకు సంబంధించిన ప్రధాన అంశాలపై తమ వైఖరిని నడలించుకోవడానికి పాకిస్తాన్ సిద్ధపడినట్టు ప్రెసిడెంట్ చెప్పారని, ఈ ఫిల్మ్ ఇంటర్వ్యూకు పాకిస్తాన్ అధికారులు రహస్యంగా భగ్నంకలిగించారని కరాచీ నుండి తమ ప్రతినిధి పంపిన వార్తను బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ "ప్రపంచవార్తా సమీక్ష" కార్యక్రమంలో ప్రకటించింది.

న్యూయార్కుకు త్వరగా రవాణా చేయడానికి ఏర్పాటుచేస్తామనే మిషపై రికార్డుచేసిన ఫిల్మ్‌ను పాకిస్తాన్ సమాచార శాఖాధికారులు చేజిక్కించుకొని, దానిని వెలుతురులో బయటపెట్టి, దానిపై "సౌండ్ ట్రాక్"ను తెరిసి వేశారని బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ పేర్కొన్నది

శ్రీచెన్నారెడ్డి ఆదిలాబాదు జిల్లా పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

ఆదిలాబాదు ఫిబ్రవరి 9

రాష్ట్రప్రభుత్వ ప్రణాళిక శాఖా మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి ఇక్కడ నిన్న జరిగిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారు, మధ్యాహ్న భోజనానంతరం ఆర్ట్స్ సైన్స్ కాలేజి ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

తరువాత మంత్రి బోన్నారు అనే గ్రామంలో నీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేశారు. ఆదిలాబాదు పంచాయతి సమితి సభ్యుల 8వేలు రక్షణ నిధి కోసం మంత్రికి సమర్పించారు.

ఉట్నూరు సమితి సమావేశంలో ప్రసంగించిన తరువాత హైదరాబాదుకు తిరిగి వచ్చారు.

అమ్మాన్, ఫిబ్రవరి 9 (రాయిటర్)

హుసేన్ రాజు, ఆయన సుంతుర్లు, సర్వేని కమాండర్ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల అనంతరం జోర్డాన్ సైన్యం నేడు ఆధీనత్వం నిర్వహించబడినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ వ్యయం తగ్గిస్తే 885 కోట్లు మిగులు

రాజమండ్రి పౌరరక్షణ కేంద్ర ప్రారంభోత్సవంలో శ్రీ అవసరాల వెల్లడి

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి ఫిబ్రవరి 9

భారతసేవకసమాజం రాజమండ్రి శాఖ ఆధ్వర్యాన, ఈనెల 7వ తేదీ సాయంత్రం ఇక్కడ పురపాలక సంఘ భవనంలో పురపాలకాధ్యక్షులు శ్రీ నిడమర్తి వెంకటనరసింహం అధ్యక్షతను పౌరరక్షణ విద్యాశిక్షణ కేంద్రానికి. భారతీయ జనసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ అవసరాల రామారావు ప్రారంభం జరిపారు.

కేంద్ర ముఖ్య నిర్వాహకాధికారి ఆచార్య దామెర్ల వెంకటరావు స్వాగతమిచ్చారు.

శ్రీ అవసరాల ప్రసంగిస్తూ-భారత దేశం ఎన్నడూపొందనటువంటి సమగ్రతనూ ఐకమత్యమునూ ఇప్పుడు కల్గి ఉన్నదని, దేశాన్నిరక్షించేబాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే ననీ బాధ్యత మనవారు పటిష్టంగా నిర్వహించడానికి అట్టిప్రభుత్వాన్ని బలపరచి రక్షించు కోవడానికీ కూడ మరక్షిత ప్రజానీకం సర్వకాలాలందు సిద్ధంగా ఉండాలన్నారు మన ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ చెప్పినట్లు దేశసమగ్ర సంరక్షణకు రోజు 1కి ఒకకోటి రూపాయిలు కావలసి వుంటుందనీ. అంత ఖర్చు భరించుటకు తగిన హంగు మనం గత నిల్వలలో నుంచీ ప్రస్తుతాదాయంనుంచి నిల్వజేసి ముందు ఎక్కువగా నిల్వ చేయుయేర్పాట్లు చేసుకుని కృషి చేయాలన్నారు. మన దేశం మొత్తంమీద అన్ని రాష్ట్రప్రభుత్వాలకూ కేంద్రానికి కలసి రు. 1885 కోట్లు ఆదాయం వున్నా 1962 డిసెంబరు వాటికొరుపు చేయగలిగింది రు. 65 కోట్లుమాత్రమే నన్నారు. గతంలో పొదుపు బంగారు నిల్వలమూలంగా వున్నది రు. 15 కోట్లు అని తెల్పారు. పొదుపు పొదుపు అని యిచ్చేనినాదం ప్రభుత్వ ఖర్చులలో ఖచ్చితంగా అమలుజరిపి 1956-57 సంవరం. ఖర్చుల స్థాయికి ప్రభుత్వఖర్చులు తగ్గించుకు రాగలిగితే సం 18 1000కోట్లు ఖర్చులో పరిపోయి మిగత 885 కోట్లు రక్షణావసరాలకుంటుందన్నారు. అన్ని రాష్ట్రాలలో-కేంద్రంలో కలిసి 298 గురు మంత్రులు ఉపమంత్రులు వున్నారనీ, పంజాబు మాదిరి అత్యవసర పరిస్థితిలో అసంఖ్యాక ఒకవందో సూటయాభయ్యో తగ్గిస్తే ఎంతో పొదుపు కాగలదన్నారు అట్లాగా బాగాలాభాలు సంపాదించే దిగుమతి వ్యాపారం లైసన్సులు వేలం వేసి అమ్మితే సం. 18 రు 400 కోట్లు ఆదాయం రావచ్చన్నారు. మాస్కో-పెకింగు విభేదాలకు ఎక్కువ ప్రాముఖ్యమియ్య వద్దన్నారు, వారిద్దరిదీ సిద్ధాంతం ఒక్కటేనన్నది మరచిపోవద్దనీ-ఎటొచ్చీ ఒకరు వెంటనే దౌర్జన్యంగా కమ్యూనిజం ప్రపంచమంతా తేవాలంటే మరొకరు స్నేహంపై మెల్లగా తెద్దామనే యత్నంలో వున్నారన్నది గుర్తించి, మన స్వీయరక్షణకు సంటుపడకుండా చూడవగు కట్టుదిట్టంలో వుండాలన్నారు; హిమాలయాలలో పొడవునా వున్న 2వేల కనుమ ద్వారాలూ ఎల్లవేళలా ఆధునికాయుధాలతో సంరక్షించగలిగే సైనిక పటిష్టత పాదించాలన్నారు.

పండిత శ్రీ మామావాప్రగడ శేషశాయి గారూ పండిత శ్రీ చెరుకుపల్లి జనార్దగిశర్మ రచించిన ప్రబోధ గేయాలు లాస్యంగా గానం చేశారు.

ప్రభుత్వ కళాశాల ఆంధ్రశాఖాధిపతి శ్రీ వి. వి. యల్. నరసింహారావు ప్రస్తుతం మనం చిక్కుకున్న రాజకీయ సంక్షోభం (యుద్ధం) అట్లు బలవంతుడైన ప్రభువు బలహీనుని నిరసాడి చేసే ఏమి చేయాలి అన్నది రాజనీతి శాస్త్రజ్ఞులు భారద్వాటుడు - విశాలాక్షుడు-చాణక్యుడు ఏమి చెప్పారో వివరించి నేటిప్రభుత్వం చాణక్య నీతినే అనుసరిస్తున్నదని తేల్చారు భారత మహాభాష్యం నుంచి కురుక్షేత్ర యుద్ధానంతరం పాండవస్థానికి పోతూవున్న అంధుడైన ధృతరాష్ట్రుడు ధర్మజునకు చేసిన రాజనీతి ధర్మాలు ఉటంకించారు.

ఆచార్య దామెర్ల వెంకటరావు యాళికుడు తరగతులలో శ్రీమద్భగవద్గీత ((శ్రీజ శేక సూర్యప్రకాశరావు) గాంధీ తత్వం (శ్రీచంద్రుభట్ల పాకు మంతురావు)-గత చరిత్ర (శ్రీ దామెర్ల వెంకటరావు) - ప్రస్తుత సంఘటనలు ((శ్రీ కొవ్విడి లింగరాజు) గురించిన బోధనలు వారం రోజులుంటాయని కార్యక్రమం వివరించారు.

శ్రీ ఉళం. కో. రావు వందన సమర్పణతో సభ ముగిసింది.

ఇరాక్‌లో విమాన రాకపోకలు నేటినుండి తిరిగి ప్రారంభం

బీరుట్ ఫిబ్రవరి 10 (రాయిటర్)

ఇరాక్‌లోని అన్ని విమానాశ్రయాలు, స్థానిక కాలమానం ప్రకారం రేపు ఉదయం 6 గంటలనుండి, సాయంత్రం 5 గంటల వరకూ తెరుస్తారని బాగ్దాద్ రేడియో నిన్న ప్రసారం చేసిన అధికార ప్రకటనలో ఉన్నది.

మిలిటరీ గవర్నర్ - జనరల్ చేసిన ఆ ప్రకటనలో నిన్న ఇరాక్‌లో విధించిన కర్ఫ్యూ ఉత్తరువులలో, రేపు ఉదయం నుండి సాయింత్రం 5 గంటల వరకు ఎత్తివేస్తారని ఉన్నది.

పరిస్థితులు చక్కబడిన వెంటనే, రేపు సోమవారం నుండి అన్ని పాఠశాలలను తెరుస్తారని, విప్లవ ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఉంది.

రష్యా, చైనా సైద్ధాంతిక విభేదాలపై కమ్యూనిస్టు పార్టీ కౌన్సిల్ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ.)

కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ నేడిక్కడ మాస్కో, పెకింగ్ సైద్ధాంతిక విభేదాల పరిశీలనకుగాను సమావేశమై అర్థరాత్రి శ్రీ ఎస్. ఎ. డాంగేకు ఒక అంశంపై ముసాయిదా తీర్మానం రూపొందించే అధికారమిచ్చి వాయిదా పడినది.

ముసాయిదా తీర్మానంపై రేపు చర్చ జరుగుతుంది,

ఈ అంశంపై చర్చను తగ్గించి వీలైనంత అధిక అంగీకార భావాన్ని సాధించడానికే ముసాయిదా తీర్మానం ఉద్దేశించబడ